http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

శుక్రవారం 27 జూన్ 2025

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

## విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828




# పార్టీలకు జూబ్లీ పరీక్ష?

- త్వరలో మరో ఉప ఎన్నిక రాబోతోంది.
- తెలంగాణ ఉద్యమ సమయంలో తరచూ ఉప ఎన్నికలు వచ్చేవి
- బీఆర్ఎస్ అలియాస్ టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎంపీలు ఉద్యమ సమయంలో రాజీనామా చేసేవారు.
- ఇక త్వరలో జూబ్లీహిల్స్ స్థానానికి ఉప ఎన్నికలు
- కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలు తమ వ్యూహాలు సిద్ధం
- తాజా సర్వే ఫలితాలు రాజకీయ వర్గాల్లో కలకలం రేపుతున్నాయి.




హైదరాబాద్

తెలంగాణలో త్వరలో మరో ఉప ఎన్నిక రాబోతోంది. తెలంగాణ ఉద్యమ సమయంలో తరచూ ఉప ఎన్నికలు వచ్చేవి. బీఆర్ఎస్ అలియాస్ టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎంపీలు ఉద్యమ సమయంలో రాజీనామా చేసేవారు. అయితే ప్రస్తుతం ఉప ఎన్నికలు సిట్టింగ్ ప్రతినిధులు మరణించడంతో వస్తున్నాయి. గతేడాది కంటోన్మెంట్ స్థానానికి ఉప ఎన్నికలు జరిగాయి. ఇది బీఆర్ఎస్ సిట్టింగ్ స్థానం. కానీ కాంగ్రెస్ గెలిచింది. ఇక త్వరలో జూబ్లీహిల్స్ స్థానానికి ఉప ఎన్నికలు జరుగనున్నాయి. ఇది కూడా బీఆర్ఎస్ సిట్టింగ్ స్థానమే. ఈ స్థానంలో ఎవరు గెలుస్తారనేది ఉత్కంఠగా మారింది.తెలంగాణ రాజకీయాల్లో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక రాష్ట్రవ్యాప్త దృష్టిని ఆకర్షిస్తోంది. బీఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో అనివార్యమైన ఈ ఉప ఎన్నిక, ప్రధాన పార్టీల మధ్య ప్రతిష్టాత్మక పోరుగా మారింది. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలు తమ వ్యూహాలను సిద్ధం చేస్తుండగా, తాజా సర్వే ఫలితాలు రాజకీయ వర్గాల్లో కలకలం రేపుతున్నాయి. ఎంఐఎం పాత్ర, అభ్యర్థుల ఎంపిక, సామాజిక సమీకరణాలు ఈ ఎన్నిక ఫలితాన్ని నిర్ణయించే కీలక అంశాలుగా మారాయి.జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రధాన పార్టీలకు కీలక పరీక్షగా మారింది. కాంగ్రెస్ అధిష్ఠానం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఈ సీటును గెలుచుకోవాలని గట్టి పట్టుదలతో ఉంది. 2023 ఎన్నికల్లో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఒక్క సీటు కూడా గెలవలేని కాంగ్రెస్, కంటోన్మెంట్ ఉప ఎన్నికలో విజయం సాధించి ఊపు మీద ఉంది. ఈ ఊపును జూబ్లీహిల్స్‌లో కొనసాగించాలని భావిస్తోంది. రేవంత్ రెడ్డి, అభ్యర్థి ఎంపికను హైకమాండ్‌కు వదిలేస్తూ, నాయకులు స్వయంగా ప్రకటనలు చేయవద్దని స్పష్టం చేశారు. అయితే, కాంగ్రెస్ నుంచి మాజీ క్రికెటర్ మహ్మద్ అజహరుద్దీన్ - మిగతా3లో



## అమర్‌నాథ్ యాత్రపై పహల్గామ్ ఉగ్రదాడి ప్రభావం

- 10 శాతం తగ్గిన రిజిస్ట్రేషన్లు
- 85,000 మందికిపైగా ప్రజలు అమర్‌నాథ్ యాత్ర చేపట్టాలని భావిస్తున్నారని వెల్లడి
- ఉగ్రదాడుల కాల్పుల్లో 26 మంది పర్యాటకులు మరణించిన తర్వాత రిజిస్ట్రేషన్ నమోదు తగ్గింది



## షాకిచ్చిన ట్రంప్.. సోషల్ మీడియా వివరాలు ఇవ్వకపోతే వీసా రద్దు!

తద్వారా సోషల్ మీడియా అకౌంట్లలో వీసా అప్లయి దారులు ఏ మాత్రం నెగిటీవ్ అనిపించినా అలాంటి వారు అమెరికాలోకి అడుగు పెటట్టడం అసాధ్యం




## ఈసీ కీలక నిర్ణయం.. 345 రాజకీయ పార్టీలపై కొరడా

- 2019 నుంచి ఇప్పటి వరకు గడిచిన ఆరేళ్లలో ఒక్కఎన్నికల్లోనూ పోటీ చేయని 345 గుర్తింపులేని నమోదిత రాజకీయ పార్టీలు
- ఈ జాబితాలో వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన పార్టీలు ఉన్నాయి

# డ్రగ్స్ రహిత తెలంగాణనే లక్ష్యం

- యువతను సరైన మార్గంలో పెట్టేందుకు స్పోర్ట్స్ పాలసీని తెచ్చాం
- తెలంగాణకు గొప్ప చరిత్ర ఉంది
- తెలంగాణ ఉద్యమ చరిత్ర ప్రపంచానికి స్ఫూర్తి
- మరి అటువంటి తెలంగాణను డ్రగ్స్ రహిత తెలంగాణగా మార్చాలనేదే తమ లక్ష్యం
- ఎవరైనా డ్రగ్స్ తీసుకున్నా సరే చట్ట రీత్యా నేరమే



హైదరాబాద్

యువత డ్రగ్స్‌కు బానిస అయితే దేశ మనుగడ కష్టమని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. యువతను సరైన మార్గంలో పెట్టేందుకు స్పోర్ట్స్ పాలసీని తెచ్చామన్నారు. గురువారం యాంటీ డ్రగ్ డేలో భాగంగా హైదరాబాద్ శిల్పకళావేదికలో నిర్వహించిన కార్యక్రమంలో సీఎం రేవంత్ మాట్లాడారు. తెలంగాణకు గొప్ప చరిత్ర ఉందని, తెలంగాణ ఉద్యమ చరిత్ర ప్రపంచానికి స్ఫూర్తి అని పేర్కొన్నారు. మరి అటువంటి తెలంగాణను డ్రగ్స్ రహిత తెలంగాణగా మార్చాలనేదే తమ లక్ష్యమన్నారు సీఎం రేవంత్. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు ప్రముఖులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. సే నో టు డ్రగ్స్‌కు స్వస్థి చెప్పి.. సే యస్ టు స్పోర్ట్స్‌కి నాంది పలికాలన్నారు బ్యాడ్మింటన్ దిగ్గజం పుల్లెల గోపీచంద్. 'తెలంగాణలో స్పోర్ట్స్ కి చాలా సపోర్ట్ చేస్తున్నందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు. ఒక్కసారి అనే ట్రైల్ ఎప్పుడూ వేయకండి. నా జీవితంలో ఒక్కసారి కూడా తప్పు బాటలో లేను' అని తెలిపారు. డ్రగ్స్‌ను సేవించడమే కాదు.. - మిగతా3లో



## తెలంగాణలో 3 రోజుల పాటు వర్షాలు

- ఎల్లో హెచ్చరికలు జారీ
- ఇది పశ్చిమ వాయువ్య దిశలో కదిలి ఉత్తర ఒడిశా దాని సమీపంలోని ఛత్తీస్‌గఢ్‌ల మీదుగా కదిలే అవకాశం ఉందని తెలిపింది.
- అల్పపీడనం ప్రభావంతో తెలంగాణలో 3 రోజుల పాటు ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం

## పసుపు బోర్డు కార్యాలయం ప్రారంభోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తాం

### కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

నిజామాబాద్

నిజామాబాద్ ప్రాంత రైతులకు పసుపు బోర్డు బహుమతి అని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. నిజామాబాద్‌లో పర్యటిస్తున్న ఆయన.. మీడియా సమావేశంలో మాట్లాడారు. పసుపు బోర్డు కార్యాలయాన్ని కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ప్రారంభిస్తారని చెప్పారు. ప్రారంభోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే ఫోన్‌ట్యాపింగ్ కేసును సీబీఐతో దర్యాప్తు చేయించాలని డిమాండ్ చేశారు






## టూ వీలర్లపై టోల్ ఛార్జీలు?

- ఫేక్‌న్యూస్ అని స్పష్టం చేసిన కేంద్రం
- ఈ మేరకు నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా స్పష్టత
- 'భారత ప్రభుత్వం ద్విచక్ర వాహనాలపై టోల్ వసూలు చేయాలని యోచిస్తున్నట్లు కొన్ని మీడియా సంస్థలు కథనాలు

# ఆరోగ్య శాఖలో మరోసారి భారీగా ఉద్యోగాల భర్తీ

- ఒకే రోజు మూడు వేర్వేరు జాబ్ నోటిఫికేషన్లు ఇవ్వడానికి మెడికల్ రిక్రూట్‌మెంట్ బోర్డు సిద్ధమైంది
- ఇప్పటికే ఆయా పోస్టుల ఫలితాలు విడుదలయ్యాయి



హైదరాబాద్:

ఆరోగ్యశాఖలో మరోసారి భారీగా ఉద్యోగాల భర్తీ జరగనుంది. ఒకే రోజు మూడు వేర్వేరు జాబ్ నోటిఫికేషన్లు ఇవ్వడానికి మెడికల్ రిక్రూట్‌మెంట్ బోర్డు సిద్ధమైంది. అసిస్టెంట్ ప్రొఫెసర్, డెంటల్ అసిస్టెంట్ సర్జన్స్, స్పీచ్ ఫాథాలజిస్ట్ పోస్టులకు నోటిఫికేషన్లు వెలువడనున్నాయి. ప్రభుత్వ ఆసుపత్రుల్లో గడిచిన 17 నెలల్లో 8 వేలకు పైగా పోస్టులను భర్తీ చేసిన ప్రభుత్వం.. మరో 3,212 నర్సింగ్ ఆఫీసర్లు, 732 ఫార్మసిస్ట్, - మిగతా3లో

# షాకిచ్చిన ట్రంప్..
# సోషల్ మీడియా వివరాలు ఇవ్వకపోతే వీసా రద్దు!

వాషింగ్టన్: వీసా అభ్యర్థులకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారీ షాకిచ్చారు. వీసా అప్లయి దారులు వారి సోషల్ మీడియా అకౌంట్ల వివరాల్ని బహిర్గతం చేయాల్సి ఉంటుంది. లేదంటే సదరు అభ్యర్థుల వీసా క్యాన్సిల్ చేసే దిశగా చర్యలకు ఉపక్రమించారు. తద్వారా సోషల్ మీడియా అకౌంట్లలో వీసా అప్లయి దారులు ఏ మాత్రం నెగిటీవ్ అనిపించినా అలాంటి వారు అమెరికాలోకి అడుగు పెటట్టడం అసాధ్యం అవుతుంది. ఉదాహారణకు నార్వేకు చెందిన 21ఏళ్ల మాడ్స్ మికెల్సెన్ అమెరికాలో పర్యాటించాలని అనుకున్నాడు. కానీ మాడ్స్ ఫోన్‌లో అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ బట్టతలతో ఉన్న మీమ్ ఫొటో ఉంది. అంతే ఆ ఫొటొ దెబ్బకు అమెరికాలో పర్యటించే అవకాశాన్ని కోల్పోయాడు. మాడ్స్ తరహాలో భారతీయులు సైతం అమెరికాలో అడుగుపెట్టేందుకు రానున్న రోజుల్లో మరింత గడ్డు పరిస్థితుల్ని ఎదుర్కోనున్నారు. అందుకు భారత్‌లోని అమెరికా రాయబార కార్యాలయం తీసుకున్న నిర్ణయమే కారణం. ఇంతకి ఆ నిర్ణయం ఏంటని అనుకుంటున్నారా?. అమెరిక అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం వీసాల మంజూరుపై ఆంక్షల్ని మరింత కఠినతరం చేసింది. వీసాల మంజూరులో పారదర్శకతను పాటిస్తూ వీసా అభ్యర్థుల గుణగణాల్ని పరిశీలిస్తోంది. ఇందులో భాగంగా అమెరికా కొత్త వీసా నిబంధనల్ని అమల్లోకి తెచ్చింది.




**సోషల్ మీడియాతో తస్మాత్ జాగ్రత్త.. లేదంటే నో వీసా**

అమెరికా వెళ్లేందుకు వీసా అప్లయి చేసుకునే అభ్యర్థులు వారి ఐదేళ్లకు సంబంధించిన అన్నీ సోషల్ మీడియా అకౌంట్ల (సోషల్ మీడియా వెట్టింగ్) వివరాల్ని డీఎస్-160ఫారమ్‌లో బహిర్గతం చేయాల్సి ఉంటుంది. ఆ ఫారమ్‌లో వీసా కోసం ధరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల సోషల్ మీడియా అకౌంట్స్ వివరాల్ని ఎవరైతే మీరు పొందే కన్ఫర్మేషన్ పేజీని ప్రింట్ తీసుకుని వీసా ఇంటర్వ్యూకు తీసుకెళ్లాల్సి ఉంటుంది. ఇప్పుడు అదే ఫారమ్‌లో అభ్యర్థులు వారి సోషల్ మీడియా వివరాల్ని పొందుపరచాల్సి ఉంటుంది. ఇమ్మిగ్రేషన్ అధికారులు మీ సోషల్ మీడియా అకౌంట్స్‌ను చెక్ చేస్తారు. అందులో ఏ మాత్రం తేడా అనిపించినా వీసా ఇవ్వరు.

**అంతర్జాతీయ విద్యార్థులపై ఆంక్షలు విధించేలా**

ఇక తాజా చర్య ట్రంప్ అంతర్జాతీయ విద్యార్థుల్ని నియంత్రించే ప్రయత్నాల్లో భాగమేనని నిపుణులు భావిస్తున్నారు. ముఖ్యంగా గతేడాది అమెరికాలోని పలు కాలేజీ క్యాంపస్‌లలో పాలస్తీనాకు అనుకూలంగా పలువురు విద్యార్థులు తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు. నాటి నుంచి అంతర్జాతీయ విద్యార్థులపై ట్రంప్ ప్రభుత్వం కఠిన ఆంక్షలకు దిగింది. కానీ అమెరికా ప్రభుత్వం మాత్రం వీసా ప్రక్రియ సమయంలో సోషల్ మీడియా సమాచారాన్ని విశ్లేషించడం జాతీయ భద్రతా చర్యలను బలోపేతం చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెబుతోంది.

**భారత్‌లో అమెరికా రాయబార కార్యాలయం ప్రకటన**

అందుకు అనుగుణంగా గత సోమవారం భారత్‌లోని అమెరికా రాయబార కార్యాలయం ఓ కీలక ప్రకటన చేసింది. అందులో 2019 నుండి, యునైటెడ్ స్టేట్స్ వీసా దరఖాస్తుదారులు వలసదారుల, వలసేతర వీసా దరఖాస్తు ఫారమ్‌లపై సోషల్ మీడియా ఐడెంటిఫైయర్‌లను అందించాలని కోరింది. అమెరికా జాతీయ భద్రతకు ముప్పు కలిగించే వారితో సహా, యునైటెడ్ స్టేట్స్‌కు అనుమతించబడని వీసా దరఖాస్తుదారులను గుర్తించడానికి మేము మా వీసా స్క్రీనింగ్, వెట్టింగ్‌లో అందుబాటులో సమాచారాన్ని ఉపయోగిస్తాము' అని రాయబార కార్యాలయం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది.

# ఇంటర్నేషనల్ స్పేస్ స్టేషన్‌లో అడుగు పెట్టిన శుభాంశు శుక్లా

పాట్నా : గ్రూప్ కెప్టెన్ శుభాంశు శుక్లా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం ను చేరుకున్నారు. యాక్సియం-4 మిషన్‌లో భాగంగా ఐఎస్ఎస్‌తో విజయవంతంగా అనుసంధానమయ్యారు. గ్రూప్ కెప్టెన్ శుభాంశు శుక్లా, భారత వైమానిక దళ టెస్ట్ పైలట్ , వ్యోమగామి, యాక్సియం-4 మిషన్‌లో భాగంగా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంకు ప్రయాణించి భారత అంతరిక్ష చరిత్రలో చిరస్థాయిగా నిలిచారు. ఈ మిషన్ ద్వారా, 1984లో రాకేశ్ శర్మ తర్వాత అంతరిక్షంలోకి వెళ్లిన రెండవ భారతీయుడిగా, ఐఎస్ఎస్‌ను సందర్శించిన మొదటి భారతీయ వ్యోమగామిగా గుర్తింపు పొందారు. యాక్సియం-4 (ఎఎక్స్-4) వాణిజ్య అంతరిక్ష మిషన్, అమెరికా యాక్సియం స్పేస్ సంస్థ నిర్వహణలో, ఇస్రో, నాసా, యూరోపియన్ స్పేస్ ఏజెన్సీ (ఇసా) సహకారంతో జరిగింది. జూన్ 25, 2025, భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం 12:01 గంటలకు, ఫ్లోరిడాలోని నాసా కెన్నెడీ స్పేస్ సెంటర్ నుండి స్పేస్‌ఎక్స్ ఫాల్కన్-9 రాకెట్ ద్వారా ప్రయోగం జరిగింది. శుభాంశు శుక్లా ఈ మిషన్‌కు పైలట్‌గా వ్యవహరించారు. పెగ్గీ విట్సన్ (అమెరికా, నాసా మాజీ వ్యోమగామి) ,స్లావోస్జ్ ఉజ్నాన్స్కి-విస్నీవ్స్కి (పోలాండ్), టిబోర్ కాపు (హంగేరీ) ఇతర సభ్యులు. గ్రూప్ కెప్టెన్ ప్రశాంత్ నాయర్ బ్యాకప్ కెప్టెన్ గా ఉన్నారు. వ్యోమనౌక జూన్ 26, 2025 సాయంత్రం 4:30 గంటలకు ఐఎస్ఎస్‌తో అనుసంధానమైంది. 14 రోజుల పాటు ఈ నలుగురు ఐఎస్ఎస్‌లో శాస్త్రీయ ప్రయోగాలు నిర్వహిస్తారు. సాంకేతిక



సమస్యలు ఫాల్కన్-9లో ద్రవ ఆక్సిజన్ లీక్, రష్యన్ జ్వెజ్డా మాడ్యూల్‌లో పీడన సమస్య, వాతావరణ కారణాల వల్ల ఈ మిషన్ ఏడు సార్లు వాయిదా పడింది. మొదట మే 29, 2025న జరగాల్సిన ప్రయోగం జూన్ 25, 2025న విజయవంతంగా జరిగింది. శుభాంశు శుక్లా ఏడు పరిశోధన ప్రయోగాలను నిర్వహిస్తారు. దీర్ఘకాల అంతరిక్ష యాత్రలకు సంబంధించిన పోషకాహారం , జీవనాధార వ్యవస్థలపై అధ్యయనాలు. భారరహిత స్థితి (మైక్రోగ్రావిటీ) వల్ల ఎముకలు, కండరాలు, గుండె, రక్తనాళాలు, రోగనిరోధక వ్యవస్థపై ప్రభావాన్ని పరిశోధించే ప్రయోగాలు ఇదులో ఉటాయి. మైక్రోగ్రావిటీలో మొక్కల పెరుగుదలపై అధ్యయనం కూడా ఇందులో ఉంది. మొత్తం 31 దేశాలకు చెందిన 60 శాస్త్రీయ ప్రయోగాలను సిబ్బంది నిర్వహించారు. శుభాంశు శుక్లా వాయేజర్ టార్డిగ్రేడ్స్ (సూక్ష్మజీవులు, కఠినమైన పరిస్థితుల్లో జీవించగలవి)ను అంతరిక్షంలోకి తీసుకెళ్లి, వాటిపై పరిశోధనలు చేస్తున్నారు. శుభాంశు శుక్లా లక్నోలోని సిటీ మాంటిస్సోరి స్కూల్‌లో పాఠశాల విద్య, 2005లో నేషనల్ డిఫెన్స్ అకాడమీ నుండి బ్యాచిలర్ డిగ్రీ పూర్తి చేశారు. భారత వైమానిక దళంలో ఫైటర్ పైలట్‌గా 2006లో చేరారు, సుమారు 2,000 గంటల ఫ్లైట్ అనుభవంతో టెస్ట్ పైలట్‌గా పనిచేశారు 2019లో ఇస్రో యొక్క ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఏరోస్పేస్ మెడిసిన్ (ఎంఒ) ద్వారా వ్యోమగామిగా ఎంపిక, 2020లో రష్యాలోని యూరి గగారిన్ కాస్మోనాట్ ట్రైనింగ్ సెంటర్‌లో ప్రాథమిక శిక్షణ, హ్యూస్టన్‌లోని నాసా జాన్సన్ స్పేస్ సెంటర్‌లో అధునాతన శిక్షణ పొందారు. ఈ మిషన్ భారతదేశ అంతరిక్ష పరిశోధనలో కీలకమైన మైలురాయి, ఇస్రో-నాసా సహకారాన్ని బలోపేతం చేసింది

## టూ వీలర్లపై టోల్ ఛార్జీలు



జాతీయ రహదారులపై ద్విచక్ర వాహనాల నుంచి టోల్ ఫీజు వసూలు చేయాలని కేంద్రం భావిస్తోందంటూ ఇవాళ ఉదయం నుంచి జాతీయ మీడియాలో వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. ఈ వార్తలపై కేంద్రం తాజాగా స్పందించింది. టూవీలర్స్‌కు టోల్ వసూలు వార్తలను ఖండించింది. ఈ మేరకు నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా స్పష్టతనిచ్చింది. అవన్నీ ఫేక్ వార్తలని స్పష్టం చేసింది. టోల్ వసూలు ప్రతిపాదన ఏదీ పరిశీలనలో లేదని స్పష్టం చేసింది. 'భారత ప్రభుత్వం ద్విచక్ర వాహనాలపై టోల్ వసూలు చేయాలని యోచిస్తున్నట్లు కొన్ని మీడియా సంస్థలు కథనాలు ప్రచురించాయి. అలాంటి ప్రతిపాదన ఏదీ పరిశీలనలో లేదు. ద్విచక్ర వాహనాలకు టోల్ ఛార్జీలను ప్రవేశపెట్టే ప్రణాళికలు లేవు. అవన్నీ ఫేక్ వార్తలు' అంటూ ఎన్‌హెచ్ఏఐ ఎక్స్ ద్వారా స్పష్టం చేసింది. జాతీయ రహదారులపై ఇప్పటి వరకూ ఫోర్ వీలర్స్, ఇతర పెద్ద వాహనాలకు మాత్రమే టోల్ ఫీజు వసూలు చేస్తున్నారు. దీంతో ద్విచక్ర వాహనాలు, మూడు చక్రాల ఆటోలు టోల్ కట్టకుండానే జాతీయ రహదారులపై ప్రయాణిస్తున్నాయి. అయితే, ఈ విధానంలో మార్పునకు కేంద్రం శ్రీకారం చుట్టినట్లు ప్రచారం జరుగుతోంది. వచ్చే నెల అంటే జులై 15 నుంచి జాతీయ రహదారులపై ద్విచక్ర వాహనాలకు టోల్ వసూలు చేయాలని కేంద్రం భావిస్తున్నట్లు ప్రభుత్వ వర్గాలను ఊటంకిస్తూ జాతీయ మీడియాలో వరుస కథనాలు వస్తున్నాయి. ఈ వార్తలపై కేంద్రం తాజాగా క్లారిటీ ఇచ్చింది.

# ఇరాన్‌దే గెలుపు..
# అమెరికాను చెంపదెబ్బ కొట్టాం




దుబాయి: ఇజ్రాయెల్- ఇరాన్‌ల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం అనంతరం ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ తొలిసారి స్పందించారు. 12 రోజుల పాటు కొనసాగిన ఈ యుద్ధంలో ఇజ్రాయెల్‌పై తమ దేశమే విజయం సాధించిందని ఆయన ప్రకటించారు. అలాగే, అమెరికా స్థావరాలపై దాడి చేయడం ద్వారా అగ్రరాజ్యానికి గట్టి చెంపపెట్టు లాంటి సమాధానం ఇచ్చామని వ్యాఖ్యానించారు. జూన్ 19 తర్వాత తొలిసారిగా ఇరానియన్ స్టేట్ టెలివిజన్‌లో ఖమేనీ వ్యాఖ్యల వీడియో ప్రసారమైంది. అమెరికా జోక్యం చేసుకోకపోతే ఇజ్రాయెల్ నాశనమవుతుందని అగ్రరాజ్యం భావించడం వల్లే ఈ యుద్ధంలో జోక్యం చేసుకుందన్నారు. అయితే, ఈ యుద్ధం వల్ల అమెరికా ఎటువంటి ప్రయోజనం సాధించలేకపోయిందని ఎద్దేవా చేశారు. "ఇస్లామిక్ రిపబ్లిక్ విజయం సాధించింది. అమెరికాను చెంపదెబ్బ కొట్టింది. సోమవారం ఖతార్‌లో అమెరికా కీలక స్థావరాల్లో ఒకటైన అల్ ఉదీద్ వైమానిక స్థావరంపై దాడి చేసి నష్టం కలిగించింది. ఇందులో ఎటువంటి ప్రాణనష్టం జరగలేదు. ఇస్లామిక్ రిపబ్లిక్ ఈ ప్రాంతంలోని కీలకమైన అమెరికా కేంద్రాలను యాక్సెస్ చేయగలదు. అవసరమనుకుంటే దాడులూ చేయగలదు. భవిష్యత్తులోనూ ఇలాంటి చర్యలు పునరావృతం కావొచ్చు. ఏదైనా దురాక్రమణ జరిగితే.. శత్రువు కచ్చితంగా భారీమూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుంది" అని ఖమేనీ హెచ్చరించారు. ఇజ్రాయెల్‌తో కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి వచ్చి రోజులు గడుస్తున్నా అలీ ఖమేనీ బాహ్య ప్రపంచానికి కనిపించక పోవడంతో ఆయన ఎక్కడ ఉన్నారంటూ వస్తోన్న వార్తల నేపథ్యంలో ఆయన పైవిధంగా స్పందించారు.

## హనీమూన్ తరహా మర్డర్‌ను ఆపేసిన పోలీసులు

పాట్నా : మేఘాలయ హనీమూన్ మర్డర్ సీన్ గుర్తుంది కదా. యాజిటీజ్ అట్టాంటి సీనే.. బీహార్‌లో రిపీట్ అయింది. ప్రేమ.. పెళ్లి.. హత్య.. కారణం.. ఇల్లీగల్ ఎఫైర్. అక్కడ రాజా రఘువంశీ హతమైనట్టే ఇక్కడ మరో వ్యక్తి కనుమరుగయ్యాడు. భార్యే సర్వస్వం అనుకున్నాడతను. ఆమె కోసం చెమటోడ్చి పనిచేశాడు. పైసా పైసా కూడబెట్టాడు. పతి ఇంత చేస్తే.. పత్ని చేసిందేంటి? ఆమె చేసిన నిర్వాకంతో సభ్య సమాజం షాకయింది. భర్తను గొంతు కోసి చంపింది. అయితే ప్లాన్ అంతా రివర్స్ కావడంతో ఆమెతోపాటు ఆమె ప్రియుడు కటకటాలపాలయ్యారు. అయితే ఎనిమిదేళ్ల వివాహేతర సంబంధం బయటపడటమే ఈ నేరానికి కారణమని పోలీసులు చెబుతున్నారు. బీహార్‌లోని రోహ్తాస్ జిల్లాలోని డెహ్రీ పట్టణంలో జరిగిన అత్యంత దారుణ ఘటన వెలుగులోకి వచ్చింది. రోహ్తాస్ పోలీస్ సూపరింటెండెంట్ రోషన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం, ఆ మహిళ భర్త ఇటీవలే ఆమెకు వేరే వ్యక్తితో సంబంధం ఉందని గుర్తించాడు. ఆమెను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకుని, వారి కుటుంబసభ్యులకు సమాచారం ఇచ్చాడు. దీంతో రెండు కుటుంబాల మధ్య తీవ్ర ఘర్షణలు చోటు చేసుకున్నాయి. ఘర్షణ, అవమానంగా భావించిన ఆ మహిళ, ఆమె ప్రియుడితో కలిసి తన భర్తను చంపడానికి కుట్ర పన్నారని పోలీసులు తెలిపారు. కోల్‌కతాలో నివసిస్తున్న ఆమె ప్రియుడు జూన్ 22 రాత్రి తన సహచరుడితో కలిసి డెహ్రీకి తిరిగి వచ్చాడు. ఆ సాయంత్రం, కుటుంబం పడుకున్న తర్వాత, ఆ మహిళ ఇద్దరినీ ఇంట్లోకి అనుమతించింది. తన గదిలో భర్తను గొంతు కోసి చంపిందని పోలీసులు వెల్లడించారు. ఈ సంఘటన జరిగిన సమయంలో పక్క గదిలో నిద్రిస్తున్న దంపతుల కుమారుడు మేల్కొని పోలీసులకు సమాచారం అందించాడు. నిందితులు పారిపోవడానికి ప్రయత్నించగా, వారిలో ఒకరు పైకప్పు నుండి దూకి తప్పించుకోలేకపోయారు. స్థానికులు అతన్ని పట్టుకుని పోలీసులకు అప్పగించారు. పోలీసులు ముగ్గురు నిందితులు మహిళతోపాటు ఆమె ప్రియుడు, అతని సహచరుడిని సంఘటన స్థలంలో అరెస్టు చేశారు. హత్యకు ఉపయోగించిన ఆయుధాన్ని స్వాధీనం చేసుకున్నారు. తదుపరి దర్యాప్తు కొనసాగుతోందని రోహ్తాస్ పోలీస్ సూపరింటెండెంట్ రోషన్ కుమార్ తెలిపారు.

## అమర్‌నాథ్ యాత్రపై పహల్గామ్ ఉగ్రదాడి ప్రభావం



శ్రీనగర్: జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి అమర్‌నాథ్ యాత్రపై ప్రభావం చూపింది. గత ఏడాదితో పోల్చితే ఈ ఏడాది అమర్‌నాథ్ యాత్ర రిజిస్ట్రేషన్లు పది శాతం మేర తగ్గాయి. జమ్ముకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా గురువారం ఈ విషయం తెలిపారు. ఈ ఏడాది అమర్‌నాథ్ యాత్ర రిజిస్ట్రేషన్లు 10.19 శాతం మేర తగ్గినట్లు చెప్పారు. ఏప్రిల్ 22కు ముందు పేర్లు నమోదు చేసుకున్న వారు యాత్రలో పాల్గొనడాన్ని మళ్లీ ధృవీకరించుకోవాలని ఆయన కోరారు. 85,000 మందికిపైగా ప్రజలు అమర్‌నాథ్ యాత్ర చేపట్టాలని భావిస్తున్నారని వెల్లడించారు. కాగా, ఏప్రిల్ 22న పహల్గామ్‌లో ఉగ్రదాడి జరుగకముందు 2.36 లక్షల మంది యాత్రికులు అమర్‌నాథ్ యాత్ర కోసం రిజిస్ట్రేషన్ చేసుకున్నారని మనోజ్ సిన్హా తెలిపారు. ఉగ్రదాదుల కాల్పుల్లో 26 మంది పర్యాటకులు మరణించిన తర్వాత రిజిస్ట్రేషన్ నమోదు తగ్గిందన్నారు. అయితే జమ్ముకశ్మీర్ పరిపాలన యంత్రాంగం, భద్రతా దళాలు తీసుకున్న చర్యలు యాత్రికుల్లో విశ్వాసాన్ని పెంచాయని చెప్పారు. దీంతో యాత్ర రిజిస్ట్రేషన్లు మళ్లీ పెరుగుతున్నాయని వివరించారు. మరోవైపు జూలై 3 నుంచి ఆగస్టు 9 వరకు కొనసాగనున్న అమర్‌నాథ్ యాత్ర కోసం పూర్తి భద్రతా ఏర్పాట్లు చేసినట్లు జమ్ముకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా తెలిపారు. బేస్ క్యాంపుల వద్ద మూడు అంచెల భద్రత ఉంటుందని చెప్పారు. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు భద్రతా దళాలు సిద్ధంగా ఉన్నాయని, మాక్ డ్రిల్ నిర్వహిస్తున్నాయని వివరించారు. ఇతర రాష్ట్రాల్లో హెలికాప్టర్ ప్రమాదాలు, భద్రతా సమస్యలు వంటి అనేక కారణాల వల్ల ఈ ఏడాది అమర్‌నాథ్ యాత్రకు హెలికాప్టర్ సేవలు నిలిపివేసినట్లు వెల్లడించారు.

## అలకనంద నదిలో పడిన బస్సు..
## ఇద్దరు మృతి, 10 మంది యాత్రికులు మిస్సింగ్



డెహ్రాడూన్: ఉత్తరాఖండ్‌లో యాత్రికులతో వెళ్తున్న ఓ బస్సు అలనకంద నదిలో పడిపోయింది. ఈ ఘటనలో ఇద్దరు వ్యక్తులు మరణించారు. మరో ఎనిమిది మంది గాయపడ్డారు. ఇంకా పది మంది యాత్రికుల ఆచూకీ తెలియడంలేదు. టెంపో ట్రావెలర్ వాహనంలో వెళ్తున్న భక్తుల బస్సు నదిలో పడినట్లు పోలీసులు వెల్లడించారు. రుద్రప్రయాగ్ నుంచి గౌచార్ మార్గమధ్యంలో ఉన్న బద్రీనాథ్ జాతీయ రహదారిపై గోల్‌తిర్ గ్రామం వద్ద ఈ ఘటన జరిగింది. ప్రమాదం జరిగిన ప్రదేశానికి రిలీఫ్, రెస్క్యూ బృందాలు చేరుకున్నాయి. నది నుంచి రెండు మృతదేహాలను వెలికితీశారు. రుద్రపయాగ్ దగ్గర ఓ మృతదేహాన్ని గుర్తించారు. గాయపడినవారిలో మహిళలు, పిల్లలు ఉన్నట్లు రెడ్ క్రాస్ సొసైటీకి చెందిన సత్యేంద్ర సింగ్ భండారి తెలిపారు. ప్రమాద సమయంలో టెంపోలో డ్రైవర్‌తో సహా 20 మంది ఉన్నట్లు తెలుస్తోంది. ఇవాళ ఉదయం 7.30 నిమిషాలకు ప్రమాదం జరిగింది. భక్తులు బద్రీనాథ్‌కు వెళ్తున్నట్లు సమాచారం. టెంపోలో ఉన్నవారంతా రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్ నుంచి చార్‌థామ్ యాత్రకు వచ్చారు.

## ఈసీ కీలక నిర్ణయం..
## 345 రాజకీయ పార్టీలపై కొరడా




దిల్లీ: రాజకీయ పార్టీగా నమోదై ఎన్నికల్లో పోటీ చేయని రాజకీయ పార్టీలపై ఎన్నికల సంఘం కొరడా ఝుళిపించింది. 2019 నుంచి ఇప్పటి వరకు గడిచిన ఆరేళ్లలో ఒక్క ఎన్నికల్లోనూ పోటీ చేయని 345 గుర్తింపులేని నమోదిత రాజకీయ పార్టీలను (రిజిష్టర్డ్ అన్‌రికగ్నైజ్డ్ పొలిటికల్ పార్టీస్) గుర్తించి వాటిని డీలిస్ట్ చేసే ప్రక్రియను ప్రారంభించింది. ఆయా పార్టీల కార్యాలయాలు కూడా ఎక్కడా లేవని ఈసీ గుర్తించి ఈ నిర్ణయం తీసుకుంది. ఈ జాబితాలో వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన పార్టీలు ఉన్నాయని ఈసీ పేర్కొంది. ఎన్నికల సంఘం వద్ద సుమారు 2800కి పైగా గుర్తింపులేని నమోదిత రాజకీయ పార్టీలు ఉన్నాయి. సాధారణంగా ఒక పార్టీ గుర్తింపు పొందాలంటే సాధారణ ఎన్నికల్లో కనీసం 6% ఓట్లను లేదా నిర్దిష్ట సంఖ్యలో సీట్లను గెలుచుకోవాలి. మిగిలిన పార్టీలను నమోదిత గుర్తింపులేని పార్టీలుగానే పరిగణిస్తారు.

# పార్టీలకు జూబ్లీ పరీక్ష?

-మొదటిపేజీ తరువాయి

తానే పోటీ చేస్తానని ప్రకటించడం చర్చనీయాంశంగా మారింది. మరోవైపు, బీఆర్ఎస్‌కు ఈ సీటు సిట్టింగ్ స్థానం కావడంతో దాన్ని నిలబెట్టుకోవడం ప్రతిష్ఠాత్మకంగా మారింది. పార్టీ నుంచి రెండుసార్లు విజయం సాధించిన మాగంటి గోపీనాథ్ కుటుంబానికి టికెట్ ఇవ్వాలని భావిస్తోంది. గోపీనాథ్ సతీమణి సునీతను బరిలోకి దింపే ఆలోచనలో ఉన్నప్పటికీ, ఆమె సమ్మతం కోసం వేచి చూస్తోంది. ప్రత్యామ్నాయంగా, విష్ణువర్ధన్‌రెడ్డి పేరు కూడా పరిశీలనలో ఉంది. సర్వేల ద్వారా నియోజకవర్గ ప్రజల మనోభావాలను తెలుసుకునేందుకు బీఆర్ఎస్ కసరత్తు చేస్తోంది. బీజేపీ కూడా ఈ ఎన్నికను తేలిగ్గా తీసుకోవడం లేదు. టీడీపీ, జనసేనతో కలిసి ఉమ్మడి అభ్యర్థిని బరిలోకి దింపాలని భావిస్తోంది. ఒక ప్రముఖ పారిశ్రామికవేత్త పేరు అభ్యర్థిగా వినిపిస్తుండడం గమనార్హం. ఈ మూడు పార్టీలు సర్వేలు నిర్వహిస్తూ, నియోజకవర్గంలో తమ అవకాశాలను అంచనా వేస్తున్నాయి.తాజా సర్వే ఫలితాలు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఏ పార్టీకి ఏకపక్ష ఆధిపత్యం లేదని స్పష్టం చేస్తున్నాయి. బీఆర్ఎస్‌కు మాగంటి గోపీనాథ్ కుటుంబంపై సానుభూతి ఉన్నప్పటికీ, గెలుపు హామీ కాదని సర్వేలు సూచిస్తున్నాయి. సునీత బరిలోకి దిగితే బీఆర్ఎస్‌కు అనుకూలంగా ఉండే అవకాశం ఉన్నప్పటికీ, ఆమె నిర్ణయం ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. ఒకవేళ ఎంఐఎం కాంగ్రెస్‌కు మద్దతు ఇస్తే, అధికార పార్టీకి విజయావకాశాలు గణనీయంగా పెరుగుతాయని సర్వేలు తెలిపాయి. ఎంఐఎం స్వతంత్రంగా పోటీ చేస్తే, ఓట్ల చీలిక బీఆర్ఎస్‌కు కలిసిరావచ్చని కొన్ని నివేదికలు అంచనా వేస్తున్నాయి.జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో సామాజిక సమీకరణాలు, ముఖ్యంగా మైనారిటీ ఓట్లు, ఫలితాన్ని నిర్ణయించే కీలక అంశంగా మారాయి. ఎంఐఎం పోటీ చేస్తుందా లేదా ఏ పార్టీకి మద్దతు ఇస్తుందనేది ఇంకా అస్పష్టంగా ఉంది. కాంగ్రెస్, ఎంఐఎం నాయకత్వంతో చర్చలు జరుపుతూ, వారి మద్దతును రాబట్టే ప్రయత్నంలో ఉంది. ఒకవేళ ఎంఐఎం కాంగ్రెస్‌కు మద్దతు ఇస్తే, నియోజకవర్గంలోని మైనారిటీ ఓట్లు కాంగ్రెస్‌కు అనుకూలంగా మళ్లే అవకాశం ఉంది. అదే సమయంలో, ఎంఐఎం స్వతంత్ర అభ్యర్థిని నిలబెడితే, ఓట్ల చీలిక బీఆర్ఎస్‌కు ప్రయోజనం చేకూర్చవచ్చు.అభ్యర్థుల ఎంపిక ఈ ఎన్నికలో నిర్ణాయక పాత్ర పోషిస్తుంది. బీఆర్ఎస్ మాగంటి కుటుంబంపై ఆధారపడుతుండగా, కాంగ్రెస్‌లో అజహరుద్దీన్ పేరు ప్రముఖంగా వినిపిస్తున్నప్పటికీ, హైకమాండ్ నిర్ణయం కోసం నాయకులు ఎదురుచూస్తున్నారు. బీజేపీ ఉమ్మడి అభ్యర్థిగా ఒక పారిశ్రామికవేత్తను బరిలోకి దింపే అవకాశం ఉంది, ఇది నియోజకవర్గంలో కొత్త డైనమిక్స్‌ను తీసుకురావచ్చు. సర్వేల ప్రకారం, స్థానిక సమస్యలపై పట్టు, అభ్యర్థి బలం, పార్టీ వ్యూహం ఫలితాన్ని నిర్ణయిస్తాయి.జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక తెలంగాణ రాజకీయాల్లో ఒక కీలక ఘట్టంగా మారింది. బీఆర్ఎస్‌కు సిట్టింగ్ సీటును కాపాడుకోవడం, కాంగ్రెస్‌కు అధికార బలంతో సీటును గెలుచుకోవడం, బీజేపీకి మిత్రపక్షాలతో కొత్త ఒరవడి సృష్టించడం ప్రతిష్ఠాత్మకంగా మారాయి. ఎంఐఎం పాత్ర, సామాజిక సమీకరణాలు, అభ్యర్థుల ఎంపిక ఫలితాన్ని శాసిస్తాయి. అక్టోబర్‌లో ఉప ఎన్నికలు జరిగే అవకాశం ఉంది.

# డిఫెన్స్ అకాడమి పేరుతో మోసం

**నల్గొండ :** అది పేరుకే డిఫెన్స్ అకాడమీ.. ఆర్మీ, నేవీ, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలంటూ హంగూ అర్భాటాలతో ప్రచారం.. రంగురంగుల బ్రోచర్లు.. మాయ మాటలు.. శాంపిల్స్ టెస్టులు.. ఇలా విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు అరచేతిలో వైకుంఠం మాదిరి చూపించి.. రూ.లక్షలకు రూ.లక్షలు ఫీజుల దోపిడీకి దిగుతున్నారు. రెండు మూడేండ్లలో కొలువులంటూ నయా దందాకు తెరలేపారు.అదే నల్లగొండ జిల్లా కేంద్రానికి సమీపంలో రామయ్య డిఫెన్స్ అకాడమీ. నిజానికి కేంద్ర ప్రభుత్వం అగ్నివీర్ స్కీమ్ తీసుకొచ్చాక.. కేంద్ర భద్రత బలగాల కొలువులు ఆశించేవారి పరిస్థితి డొలాయమానంలో పడింది.కానీ రామయ్య డిఫెన్స్ అకాడమీ మాత్రం తన మాయ మాటలతో బురిడీ కొట్టించి అడ్మిషన్ల పేరుతో ఇంటిగ్రేటేడ్ కోర్సులంటూ ప్రతి ఏటా రూ.కోట్లు దండుకుంటున్నారు. ఏండ్ల తరబడిగా నల్లగొండ జిల్లా కేంద్రంలో ఈ తరహా దందా జరుగుతున్నా.. జిల్లా యంత్రాంగం కన్నెత్తి అటువైపు చూడకపోవడం కొసమెరుపు.ప్రస్తుతం చర్లపల్లిలో నిర్వహిస్తున్న రామయ్య డిఫెన్స్ అకాడమీని నిర్వాహకులు ఇష్టారాజ్యంగా నడిపేస్తున్నారు. వాస్తవంగా రామయ్య డిఫెన్స్ అకాడమీలో ఇంటిగ్రేటెడ్ కోర్సులంటూ విద్యార్థులకు ఎర వేస్తున్నారు. ఇంటర్మీడియట్ విద్యతో పాటు కేంద్ర భద్రత బలగాల కొలువులు సాధించేలా తీర్చిదిద్దుతామని నమ్మబలుకుతున్నారు. అందుకోసం ఒక్కో విద్యార్థి నుంచి రూ.1.50 లక్షలకు పైగా వసూలు చేస్తుండడం గమనార్హం.అసలు విషయం ఏమిటంటే.. రామయ్య డిఫెన్స్ అకాడమీకి ఇంటర్మీడియట్ అనుమతులు లేవు. కానీ నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు కాలేజీలో విద్యార్థికి అడ్మిషన్ చేయించి.. చర్లపల్లిలోని రామయ్య డిఫెన్స్ అకాడమీలో క్లాసులు చెబుతుండడం కొసమెరుపు. ఒక్క మాటలో చెప్పాలంటే.. అసలు అనుమతి లేకుండానే ఇంటర్ కాలేజీని నిర్వహించడమనేది అతిపెద్ద క్రైమ్ అని చెప్పాలి.ప్రతి విద్యార్థి దశలో కీలకంగా భావించే ఇంటర్ దశలోనే విద్యార్థిని రామయ్య డిఫెన్స్ అకాడమీ మిస్ గైడ్ చేస్తోంది. సదరు ప్రైవేటు కాలేజీలో తరగతులకు



హాజరుకావాల్సి ఉన్నా.. ఏనాడూ డిఫెన్స్ అకాడమీ విద్యార్థులు అడుగుపెట్టే పరిస్థితి ఉండదు.ఎందుకంటే.. అసలు రామయ్య డిఫెన్స్ అకాడమీ నుంచి తాము ఇంటర్ పూర్తి చేస్తున్నామని అనుకుంటున్నారే తప్ప.. ఇతర కాలేజీలో అడ్మిషన్ తీసుకుంటున్న సంగతి విద్యార్థులకు తెలియకుండా రామయ్య డిఫెన్స్ అకాడమీ జాగ్రత్త పడుతోంది.నల్లగొండ జిల్లా కేంద్రంలో ఈ భారీ స్థాయి దందా ఏండ్ల తరబడిగా సాగుతున్నా.. జిల్లా యంత్రాంగానికి కాసింతైనా పట్టింపులేకపోవడం విమర్శలకు దారితీస్తోంది. అసలే ఓ వైపు ప్రైవేటు విద్యాసంస్థల నిలువు దోపిడీతో అప్రతిష్టను మూటగట్టుకుంటున్న విద్యాశాఖ.. రామయ్య డిఫెన్స్ అకాడమీ వ్యవహారాన్ని తేల్చకపోవడం వెనుక ఆంతర్యం ఏంటో తెలియడం లేదు.జిల్లా స్థాయి అధికారులు ఉండే నల్లగొండ జిల్లా కేంద్రంలోనే ఈ పరిస్థితి ఉండడం.. అధికారులు పట్టించుకోకపోవడంపై విద్యార్థి సంఘాలు మండిపడుతున్నాయి. ఇలాంటి అనుమతులు లేని విద్యా సంస్థల్లో చదివి దారుణంగా మోసపోయిన ఘటనలను జిల్లాకు అనుకుని ఉన్న హైదరాబాద్లో ఇటీవల కాలంలో చూశాం.కానీ ప్రస్తుతం జిల్లాలో జరుగుతున్నా.. పట్టింపులేకపోవడం దారుణమనే చెప్పాలి. ఏదైనా ఘటన జరిగిన తర్వాత స్పందించడం కంటే.. ముందు జాగ్రత్తగా అలర్ట్ అయ్యి విద్యార్థులను భవిష్యత్తును కాపాడాల్సిన బాధ్యత జిల్లా అధికార యంత్రాంగంపై ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు

# సిటీలో రాకాసీ చేపలే

**హైదరాబాద్ :** హైదరాబాద్ వాసులు ఇప్పుడు చేపల గురించే ఆలోచిస్తూ భయపడుతున్నారు. తినడానికి కాదు.. చూస్తేనే వెన్నులో జలదరింపు రాకుండా ఉండటం లేదు. చెరువుల మధ్యే జీవితం గడిపే మత్స్యకారులే ఇప్పుడు వల వేసేటపుడు వెనుకడుగు వేస్తున్నారు. ఎందుకంటే వలలో పడేది మనకు ఉపయోగపడే చేపలు కాదు.. ఏకంగా 'రాకాసి' చేపలే! ఎక్కడ చూసినా ఇవే.. వాటి పేరు చెబితేనే మిగతా చేపలు దూరంగా పారిపోతాయంట. శరీరానికి కంచు కవచంలా ఉన్న ఆకారంతో, పిల్లలు కాదు పెద్దవాళ్లకూ భయం వేసేలా ఉన్న ఆ చేపలు ఇప్పుడు హైదరాబాద్ చెరువుల్లో వేట మొదలుపెట్టాయి. అసలు ఈ చేపలను చూసి మత్స్యకారులే తట్టుకోలేక కాల్చేసే దాకా వెళ్లారంటే.. అసలు వ్యవహారం ఎంత తీవ్రమో మీరు ఊహించగలరు. అసలు విషయంలోకి వెళితే.. తెలుగు రాష్ట్రాల్లో ఎంతోమంది జీవనోపాధిగా చేపల వేటను ఆధారంగా చేసుకుంటున్నారు. చెరువులు, నదులు, వాగులు ఇవన్నీ మన మత్స్యకారుల కడుపు నింపే జల వనరులు. కానీ తాజాగా హైదరాబాద్‌లోని చర్లపల్లి చెరువు వద్ద భయానక మాంసాహారి చేపల కలకలం నెలకొంది. మత్స్యకారులు వలలు వేసినప్పుడు టన్నుల కొద్దీ ఆర్మర్డ్ సెల్ఫిన్ క్యాట్ ఫిష్ అనే ఓ విచిత్రమైన చేపలే చిక్కుతున్నాయి. ఇవి సాధారణ చేపలు కావు. వీటిని డెవిల్ ఫిష్, లేక రాకాసి చేపలు అంటారు. ఇప్పుడు ఇవి ఇతర చేపలను నాశనం చేస్తూ తీవ్రంగా విస్తరిస్తున్నాయి. చర్లపల్లి చెరువు వంటి నీటి వనరుల్లో ఈ డెవిల్ ఫిష్ అనూహ్యంగా పెరిగిపోతుండడం, ఇతర జీవజాతుల కోసం ముప్పు సంకేతం. మత్స్యశాఖ అధికారులు దీన్ని ప్రాణాంతకంగా పేర్కొంటున్నారు. ఈ చేపలు లారీ కారిడ్ కుటుంబానికి చెందినవి. ఇవి ఇతర చేపల గుడ్లను, పిల్లలను తినేస్తూ పరిసరజలాల్లో ఏకంగా దేనినైనా తినే శక్తిని కలిగి ఉన్నాయి. ఒకసారి ఈ చేపలు చేరిన నీటిలో, మరెంత మంచి విత్తన చేపలు వేసినా అవి బతకలేవు. ఈ డెవిల్ ఫిష్ వాటిని తినేసి స్వయంగా పెరిగిపోతాయి. దీనివల్ల మిగిలిన సంప్రదాయ చేపల



జాతులు అంతరించి పోతున్నాయని మత్స్యకారులు అంటున్నారు. వీటి అత్యాధునికమైన లక్షణం.. ఇవి తక్కువ ఆక్సిజన్ ఉన్న నీటిలో కూడా జీవించగలవు. అంతే కాదు, నీటికి బయటకు వచ్చినా, కొంత సమయం పాటు గాలిని నేరుగా పీల్చుకుంటూ బతికే శక్తి వీటిలో ఉంది. ఇది ఒక విధంగా చెరువుల టెర్మినేటర్ లా పనిచేస్తోంది. ఈ ప్రత్యేకతలే వీటిని మరింత ప్రమాదకరంగా మార్చాయి. చాలా మంది మత్స్యకారులు వలలు వేసిన ప్రతిసారీ ఈ చేపలే ఎక్కువగా పడుతుండటంతో, వారి ఆదాయ మార్గాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఈ చేపలు అసలు మన చెరువుల్లోకి ఎలా వచ్చాయి? అనేది మరో ఆసక్తికర ప్రశ్న. సమాచారం ప్రకారం, మొదట ఇవి అక్వేరియమ్ చేపలుగా బయట దేశాల నుంచి దిగుమతి అయ్యాయి. అప్పుడు పెద్దవవుతున్న కొద్దీ కొంతమంది వాటిని కాలువల్లోకి వదిలేశారు. అక్కడి నుంచి చిన్నకాలువల ద్వారా చెరువుల్లోకి ప్రవేశించాయి. ఇప్పుడు పరిస్థితి అదుపు తప్పే దిశగా సాగుతోంది. వీటిని ప్రభుత్వ వైపు నుంచి సరఫరా చేసిన మంచి విత్తన చేపలు తినేస్తుండటంతో ప్రభుత్వ పెట్టుబడులే నష్టమవుతున్నాయి. ఇదే విషయంపై మత్స్యకారులు తీవ్రమైన ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ వలల్లో మనకు అవసరమైన రొయ్యలు, బంగారు తీల, కొరమెన, తిలపియా వంటి చేపల బదులు ఇప్పుడు ఈ ఆక్రమణ చేపలే పడుతున్నాయని వాపోతున్నారు. బజార్లో ఇవి విలువ ఉండకపోవడంతో అమ్ముడుపోయే అవకాశాలు తక్కువ. పైగా ఇంట్లో తినే అలవాటు కూడా లేదు. దీంతో ఆ చేపలను రోడ్లపైకి తీసి కాల్చేస్తున్నారు, చంపేస్తున్నారు. ఇది చూస్తుంటే గుండెను కలిచివేసే దృశ్యం. కానీ మిగిలిన చేపల రక్షణకై ఇది తప్పనిసరి చర్యగా మారిందని వారి మాట. ప్రభుత్వం ఇప్పటికైనా దీనిపై ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఈ డెవిల్ ఫిష్ నాశనం చేసే విధానాన్ని పటిష్టంగా అర్థం చేసుకొని, వాటిని పూర్తిగా తొలగించే వ్యూహం రూపొందించాలి. అవసరమైతే శాస్త్రీయంగా తగిన మందులు, వ్యర్థజల నియంత్రణ చర్యలు చేపట్టాలి. మత్స్యకారులకు మార్గనిర్దేశం చేయాలి. ఒక వేళ ఇది నిర్లక్ష్యం చేస్తే, తెలంగాణ రాష్ట్రంలోని చాలా చెరువులు భవిష్యత్తులో చేపలేని నీటి బావులుగా మారే ప్రమాదం ఉందని కొందరి అభిప్రాయం. పర్యావరణం, జీవవైవిధ్యం, గ్రామీణ జీవనోపాధి.. ఇవన్నీ ఒకదానిపై ఒకటి ఆధారపడి ఉన్నాయి. ఒకటిపై ముప్పు వస్తే అన్నిటిపై ప్రభావం పడుతుంది. చర్లపల్లి చెరువు ఘటన ఇప్పటికైనా సైరన్ లా ప్రభుత్వానికి, పర్యావరణ నిపుణులకు హెచ్చరికలా ఉండాలి. మత్స్యకారులు లాంటివారు రోజూ జీవనోపాధికోసం చెరువులోకి వెళ్లి ఈ రాకాసి చేపల ముప్పుతో ఎదురైతే, వారి జీవితం నరకంగా మారిపోతుంది. మొత్తానికి, చెరువుల్లోకే చొచ్చుకుపోయిన ఈ డెవిల్ ఫిష్ అన్నిటికంటే ముందుగా మన తెలివిని పరీక్షిస్తున్నాయి. మనం శాస్త్రీయంగా స్పందిస్తే తప్ప, భవిష్యత్తులో మన పిల్లలు చేపలంటే ఫోటోలే చూస్తారు తప్ప చెరువుల్లో కాదు. అందుకే ఈ రాకాసి చేపలను అరికట్టేలా చర్యలు తీసుకోవాలని మత్స్యకారులు కోరుతున్నారు. మొత్తం మీద హైదరాబాద్ నగరాన్ని రాకాసి చేపలు భయపెడుతున్నాయని ఒక్క మాటలో చెప్పవచ్చని మత్స్యకారుల మాట

## డ్రగ్స్ రహిత తెలంగాణనే లక్ష్యం

-మొదటిపేజీ తరువాయి

డ్రగ్స్‌ను తీసుకున్నా నేరమేనన్నారు టీజీఎన్ఏబీ డైరెక్టర్ సందీప్ శాండిల్య. ఒక్క గోవా లోనే ఒక్కో హవాలా ఆపరేటర్ 2 రోజుల్లో 50 లక్షల విలువ చేసే డ్రగ్స్ ను అమ్ముతున్నారు. గతం లో డ్రగ్స్ కన్స్యూమర్లకు స్టేషన్ బెయిల్ ఇచ్చి పంపే వాళ్ళం, కానీ పాలసీ లో మార్పులు తెస్తున్నామన్నారు. డ్రగ్స్ తీసుకుంటే కస్టడీకి తీసుకుని మేజిస్ట్రేట్ ముందు హాజరు పరుస్తాము. కన్స్యూమర్లను డి అడిక్షన్ సెంటర్లకు తరలిస్తాం' అని తెలిపారు.

**రైజింగ్ తెలంగాణ స్ఫూర్తినిస్తుంది: రామ్ చరణ్**

కొన్ని సంవత్సరాలు క్రితం స్కూల్స్ బయట డ్రగ్స్ అమ్ముతున్నారనీ విన్నాను. 2014 లో 3, 4 క్లాస్ చదివే పిల్లలకు ఐస్ క్రీమ్ లలో డ్రగ్స్ ఇచ్చారని తెలిసి పేరెంట్స్ ధర్నాలు చేశారు. డ్రగ్స్ అంత డీప్ గా వెళ్లిపోయాయి. ఫిజికల్ వర్క్ అవుట్, ఒక షూటింగ్, కుటుంబంతో క్వాలిటీ టైమ్, స్పోర్ట్స్ ఒక రోజుకి ఇది చాలు. పిల్లలని స్కూల్స్ కు పంపాలంటే భయమేసే పరిస్థితులు ఉండకూడదు.. డ్రగ్స్ నిర్మూలనకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు చాలా బావున్నాయి. ప్రభుత్వానికి ఇలాంటి మంచి కార్యక్రమంలో మా తోడ్పాటు ఉంటుంది' అని రామ్‌చరణ్ తెలిపారు.

**ఒక దేశాన్ని నాశనం చేయాలి అంటే వార్ అవసరం లేదు: విజయ్ దేవరకొండ**

ఒక దేశాని నాశనం చేయాలి అంటే వార్ అవసరం లేదని, యువతకు డ్రగ్స్ అలవాటు చేస్తే చాలని సినీ హీరో విజయ్ దేవరకొండ తనదైన శైలిలో చెప్పుకొచ్చారు.కొన్ని దేశాలు యువతకు మత్తు అలవాటు చేసి దేశ భవిషత్ నీ నాశనం చేయాలి అనుకుంటున్నారు. డ్రగ్స్ మన జీవితాల్ని నాశనం చేస్తాయి. ఒక్కసారి డ్రగ్స్ కి అలవాటు పడితే కోలుకోవడం కష్టం. డ్రగ్స్ అలవాటు చేసే వారికి దూరంగా ఉండండి. డ్రగ్స్ కి దూరంగా ఉంటూ ఆరోగ్యంగా ఉండండి

**డ్రగ్స్ తీసుకుంటే ఇండస్ట్రీ నుంచి బహిష్కరిస్తాం: దిల్‌రాజు**

ఇక మీదట ఎవరైనా డ్రగ్స్ తీసుకున్న సినిమా రంగానికి చెందిన వారిని ఇండస్ట్రీ నుంచి బహిష్కరించేలా చర్యలు తీసుకుంటామని నిర్మాత దిల్ రాజ్ స్పష్టం చేశారు. ఇప్పటికే మలయాళం ఫిలిం ఇండస్ట్రీ లో డ్రగ్స్ తీసుకునే వారిని ఇండస్ట్రీ నుండి బహిష్కరిస్తున్నారని, ఇక్కడ కూడా త్వరలో అలాంటి నిర్ణయం తీసుకుంటామన్నారు.

## తెలంగాణలో 3 రోజుల పాటు వర్షాలు..



**హైదరాబాద్:** ఉపరితల ఆవర్తనం ప్రభావంతో వాయువ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడినట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. ఇది పశ్చిమ వాయువ్య దిశలో కదిలి ఉత్తర ఒడిశా దాని సమీపంలోని ఛత్తీస్‌గఢ్‌ల మీదుగా కదిలే అవకాశం ఉందని తెలిపింది. వాయువ్య అరేబియన్ సముద్ర తీర ప్రాంతం నుంచి ద్రోణి ఒకటి దక్షిణ గుజరాత్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ మీదుగా వాయువ్య బంగాళాఖాతంలోని అల్పపీడన ప్రాంతం వరకు సగటు సముద్ర మట్టం నుంచి 1.5 – 7.6 కి.మీ మధ్యలో ఏర్పడిందని వెల్లడించింది. అల్పపీడనం ప్రభావంతో తెలంగాణలో 3 రోజుల పాటు ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. గంటకు 30 నుంచి 40 కిలో మీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని పేర్కొంది. ఇవాళ ఆదిలాబాద్, కుమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వెల్లడించింది. మిగతా జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ మూడు రోజుల పాటు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది.

## ఆరోగ్య శాఖలో మరోసారి భారీగా ఉద్యోగాల భర్తీ

-మొదటిపేజీ తరువాయి

1284 ల్యాబ్ టెక్నీషియన్, 1950 మల్టి పర్పస్ ఫీమెల్ హెల్త్ అసిస్టెంట్ పోస్టులకు భర్తీ ప్రక్రియ కొనసాగుతోంది. ఇప్పటికే ఆయా పోస్టుల ఫలితాలు విడుదలయ్యాయి. మెరిట్ జాబితాలు సిద్ధమవుతున్నాయి. విద్యా సంవత్సరం ప్రారంభం కానున్న నేపథ్యంలో మెడికల్ కాలేజీల్లోని పోస్టుల భర్తీకి రిక్రూట్‌మెంట్ బోర్డు సిద్ధమైంది. ఇవాళ సాయంత్రం లేదా రేపు ఉదయం 3 నోటిఫికేషన్లు విడుదల కానున్నాయి.

## పల్లెల్లో ఎన్నికల వేడి

**వరంగల్ :** స్థానిక సంస్థలకు సంబంధించి ఎన్నికలు నిర్వహిస్తామని అనేక సందర్భాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఇక బీసీలకు రిజర్వేషన్లు కూడా కేటాయిస్తామని వెల్లడించింది. బీసీల రిజర్వేషన్ల విషయంలో అనేక న్యాయపరమైన సమస్యలో ఉన్న నేపథ్యంలో.. ప్రభుత్వం కాస్త వెనుకడుగు వేసినట్టు తెలుస్తోంది. ఇటీవల బీసీల రిజర్వేషన్లకు సంబంధించి శాసనసభలో ప్రభుత్వం ఒక తీర్మానాన్ని రూపొందించి కేంద్రానికి పంపించింది. అయితే ఆ తీర్మానాన్ని కేంద్రం ఇంకా ఆమోదించలేదని తెలుస్తోంది. కేంద్రం ఆమోదించిన తర్వాత అది రాష్ట్రపతి పరిధిలోకి వెళ్తుంది. రాష్ట్రపతి ఆమోదముద్ర వేస్తే ఆ బిల్లుకు మోక్షం లభిస్తుంది. అయితే బీసీలు కేవలం తెలంగాణలో మాత్రమే లేరు కాబట్టి.. పైగా రిజర్వేషన్ల అంశం అనేది కేంద్ర పరిధిలోది కాబట్టి.. దీనిపై స్పష్టత రావాల్సిన అవసరం ఉంది.స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించడంలో ప్రభుత్వం ఆశించినత స్థాయిలో ఆసక్తి చూపించకపోవడంతో రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానం రంగంలోకి దిగింది. ఇప్పటికే స్థానిక సంస్థలకు సంబంధించిన ఎన్నికల వ్యవహారంలో సర్వోన్నత న్యాయస్థానం దృష్టికి అనేక పిటిషన్లు వెళ్లాయి. ఆ పిటిషన్లను పరిగణలోకి తీసుకున్న రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానం బుధవారం కీలక తీర్పు వెల్లడించింది. సెప్టెంబర్ 30 లోపు ఎన్నికల నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వానికి, రాష్ట్ర ఎన్నికల సంఘానికి కీలక ఆదేశాలు జారీ చేసింది. వార్డుల విభజన ప్రక్రియను నెల రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేసింది. అయితే సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం తరఫున న్యాయవాది స్పందించారు. ప్రభుత్వం తరఫున ఎన్నికల నిర్వహణకు 30 రోజుల సమయం కావాలని కోరారు. మరోవైపు ఎన్నికల నిర్వహణకు 60 రోజుల గడువు కావాలని సర్వోన్నత న్యాయస్థానాన్ని రాష్ట్ర ఎన్నికల సంఘం కోరింది. ఈ నేపథ్యంలో క్షేత్రస్థాయి పరిస్థితులను అంచనా వేసిన సర్వోన్నత న్యాయస్థానం సర్పంచ్, ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికలను సెప్టెంబర్ లోపు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసింది.వార్డుల విభజన, ఓటర్ జాబితాలో మార్పులు , చేర్పులు.. కొత్త ఓటర్ల నమోదు.. రిజర్వేషన్లు.. ఈ ప్రక్రియ మొత్తం పూర్తయిన తర్వాత ఎన్నికలు జరుగుతాయని తెలుస్తోంది.. ఇక తెలంగాణ రాష్ట్రంలో శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. పార్లమెంటు ఎన్నికల్లో 8 స్థానాలు సాధించినప్పటికీ.. అధికార పార్టీకి ఆ ఫలితాలు అంతగా ఆనందాన్ని ఇవ్వలేదు. ఇక కాంగ్రెస్ ప్రభుత్వం దాదాపు ఏడాదిన్నర పరిపాలన పూర్తి చేసుకున్న నేపథ్యంలో.. స్థానిక సంస్థలకు జరిగే ఎన్నికల్లో సత్తా చాటాలని భావిస్తోంది. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని జిల్లాల్లో జడ్పీ చైర్మన్, ఇతర స్థానాలను కైవసం చేసుకోవాలని భావిస్తోంది. మరోవైపు ప్రతిపక్ష భారత రాష్ట్ర సమితి, భారతీయ జనతా పార్టీ కూడా అధికార పార్టీకి గట్టి పోటీ ఇస్తామని చెబుతున్నాయి

## సంపాదకీయం

# ప్రసూతి సెలవు.. మహిళల హక్కు

మే 23, 2025 ఇది భారతీయ స్త్రీల జీవితంలో ఒక చరిత్రాత్మక దినం. ఉద్యోగాలు చేసే మహిళల హక్కులు, ముఖ్యంగా ప్రసూతి సెలవుల విషయంలో సుప్రీం కోర్టు ఒక అద్భుతమైన తీర్పును వెలువరించింది. కె ఉమాదేవి వెర్సెస్ ది స్టేట్ ఆఫ్ తమిళనాడు కేసులో మద్రాస్ హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టు కొట్టివేసింది. ప్రసూతి సెలవు అనేది కేవలం ఒక విధానపరమైన అంశం కాదని, అది ఒక రాజ్యాంగ హక్కు అని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. ఈ తీర్పు ఆర్థిక, ప్రసూతి హక్కుల పరిధిని విస్తరింపజేస్తూ, పని ప్రదేశంలో మహిళల పునరుత్పత్తి స్వేచ్ఛకు, గౌరవానికి అగ్రపీఠం వేసింది. ఈ కేసు ఉమాదేవి అనే ఉద్యోగిని చుట్టూ తిరిగింది. ఆమె తన రెండో వివాహం తర్వాత పుట్టిన మూడో బిడ్డకు ప్రసూతి సెలవు కోరారు. తమిళనాడు ప్రభుత్వం ఆమె అభ్యర్థనను తిరస్కరించింది. అంతకు ముందు మద్రాస్ హైకోర్టు కూడా ఆమె సెలవును నిరాకరించింది. జనాభా నియంత్రణ లక్ష్యాలను ఉటంకిస్తూ మూడో బిడ్డకు ప్రసూతి సెలవును నిరాకరించే తమిళనాడు ప్రభుత్వ విధానాన్ని హైకోర్టు సమర్థించింది. అయితే సుప్రీంకోర్టు తన తాజా తీర్పులో ఉమాదేవికి పూర్తిగా అనుకూలంగా నిలిచింది. అటువంటి వివక్షాపూరిత వ్యాఖ్యానాలను కొట్టివేసింది. పిల్లల సంఖ్య లేదా వైవాహిక పరిస్థితుల ఆధారంగా ప్రసూతి సెలవును నిరాకరించడం లేదా పరిమితం చేయడం సరికాదని కోర్టు స్పష్టం చేసింది. ప్రసూతి ప్రయోజనాలు ఒక మహిళ పునరుత్పత్తి హక్కులు, ప్రాథమిక గౌరవం, రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 కింద హామీ ఇవ్వబడిన ఆరోగ్య హక్కులో అంతర్భాగమని కోర్టు నొక్కిచెప్పింది. అటువంటి వివక్షాపూరిత నిబంధనలు మహిళలపై 'అన్యాయమైన భారాన్ని' సృష్టిస్తాయని, వారి కెరీర్, కుటుంబం మధ్య ఎంపిక చేసుకోవలసి వస్తుందని లేదా వారి పునరుత్పత్తి నిర్ణయాలు తీసుకునే హక్కును అణగదొక్కుతాయని తీర్పు నొక్కి చెప్పింది. ఈ తీర్పు ప్రసూతి ప్రయోజనాలను కేవలం ఒక సేవా షరతు నుండి ఒక మహిళ పునరుత్పత్తి స్వేచ్ఛ ప్రాథమిక అంశంగా మార్చింది. ఆర్టికల్ 14 (చట్టం ముందు సమానత్వం), ఆర్టికల్ 21 (జీవితం, వ్యక్తిగత స్వేచ్ఛ రక్షణ)లతో అనుసంధానించడం ద్వారా, కోర్టు ప్రసూతి హక్కులకు పటిష్టమైన రాజ్యాంగ ఆధారాలను అందించింది. ఇప్పటి వరకు మన దేశంలో ప్రసూతి హక్కులు ప్రధానంగా ప్రసూతి ప్రయోజనాల చట్టం 1961 ద్వారా నియంత్రించబడ్డాయి. ఇది 2017లో మరింత సమగ్ర ప్రయోజనాలను అందించడానికి సవరించబడింది. ఈ చట్టం గర్భధారణ సమయంలో, తర్వాత పని చేసే మహిళలకు కొన్ని రక్షణలు, ప్రయోజనాలను అందిస్తుంది. వేతనంతో కూడిన సెలవు, తొలగింపునుండి రక్షణ, ఇతర ప్రసూతి సంబంధిత ప్రయోజనాలను అందిస్తుంది. సెలవు తర్వాత అదే లేదా సమానమైన స్థానానికి తిరిగి రావడానికి హామీ ఇస్తుంది. అయితే ఈ చట్టాలు సాధారణంగా 'రెండు కంటే తక్కువ మంది పిల్లలు ఉన్న' మహిళలకు ప్రసూతి ప్రయోజనాలను పరిమితం చేశాయి. చాలా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ సేవల్లో సాధారణంగా ఉన్న ఈ విధానం వివక్షాపూరితమైనదిగా, ప్రాథమిక హక్కులను ఉల్లంఘించేదిగా చాలా కాలంగా వివాదాస్పదంగా ఉంది. ఈ తీర్పు భారతదేశంలో ఆర్థిక, ప్రసూతి హక్కుల దృశ్యంపై లోతైన, తక్షణ ప్రభావాలను చూపుతుంది. ఇద్దరు పిల్లల నిబంధన లేదా ఇలాంటి ఆంక్షల ద్వారా గతంలో పరిమితం చేయబడిన ప్రభుత్వ ఉద్యోగులపై దీని ప్రభావం ప్రత్యక్షంగా ఉంటుంది. ఈ తీర్పు ఇప్పుడు వారికి పిల్లల సంఖ్యలేదా వైవాహిక సందర్భంతో సంబంధం లేకుండా ప్రసూతి ప్రయోజనాలను పొందేందుకు అనుమతిస్తుంది, వారి జీవితంలో ఒక కీలక సమయంలో కీలక ఆర్థిక సహాయాన్ని అందిస్తుంది. ఈ నిర్దిష్ట కేసు ప్రభుత్వ ఉద్యోగికి సంబంధించినది అయినప్పటికీ సుప్రీంకోర్టు స్పష్టం చేసిన బలమైన రాజ్యాంగ సూత్రాలు ప్రైవేట్ రంగంతో సహా ఇతర రంగాలలో ఇలాంటి వివక్షాపూరిత పద్ధతులను సవాలు చేయడంలో గణనీయంగా ఉపయోగపడతాయి. పిల్లల సంఖ్య ఆధారంగా ప్రసూతి ప్రయోజనాలను పరిమితం చేయడానికి ప్రయత్నిస్తున్న ఏ సంస్థ అయినా ఇప్పుడు చట్టపరమైన సవాలును ఎదుర్కోవలసి ఉంటుంది. కుటుంబ పరిమాణం ఆధారంగా ప్రసూతి ప్రయోజనాలను నిరాకరించడం తరచుగా మహిళలను, ముఖ్యంగా పునర్వివాహం చేసుకున్న లేదా వివిధ కారణాల వల్ల ఎక్కువ మంది పిల్లలను కలిగి ఉన్న వారిని అసమానంగా ప్రభావితం చేస్తుంది. అసంఘటిత రంగాలలో పనిచేసే మహిళలకు ఆర్థిక ప్రసూతి హక్కులను విస్తరించడం అనే విస్తృత సమస్య ఇంకా మిగిలి ఉంది. ఈ మహిళలకు తరచుగా వేతనంతో కూడిన ప్రసూతి సెలవు, వైద్య బోనస్, లేదా శిశుసంరక్షణ సౌకర్యాలు వంటి చట్టబద్ధమైన ప్రయోజనాలు అందుబాటులో ఉండవు. గర్భధారణ సమయంలో వారి దుర్బలత్వం తరచుగా వారిని అకాలంగా పనికి తిరిగి వెళ్ళడానికి లేదా మరింత పేదరికంలోకి నెట్టివేస్తుంది. ఈ ప్రగతిశీల తీర్పు స్ఫూర్తిని ఉపయోగించుకొని మరింత సమ్మిళితమైన, సార్వత్రిక సామాజిక భద్రతా చట్టాలను రూపొందించడం తదుపరి కీలక అడుగు. తద్వారా అసంఘటిత రంగానికి కూడా ఆర్థిక ప్రసూతి సహాయాన్ని అందించడం ఈ మే 23, 2025 తీర్పు మహిళల హక్కులను పునరుద్ఘాటిస్తుంది. మాతృత్వం ఉద్యోగానికి అడ్డంకి కాకూడదని లేదా ఆర్థిక ఇబ్బందులకు కారణం కాకూడదని వాదిస్తుంది. ఇది ఆశకు ఒక దీపస్తంభంగా పనిచేస్తుంది. ప్రసూతి ప్రయోజనాల రక్షక గొడుగును విస్తరిస్తుంది. ప్రతి తల్లి ఆమె ఉద్యోగ రంగంతో సంబంధం లేకుండా, గౌరవంగా, ఆర్థిక భద్రతతో మాతృత్వాన్ని స్వీకరించగలదని నిర్ధారిస్తుంది. ఈ తీర్పు రాజ్యాంగపరమైన ప్రేరణను అందిస్తుంది. ఇప్పుడు, సమగ్ర ఆర్థిక ప్రసూతి హక్కులను దేశంలోని ప్రతి మహిళకు వాస్తవంగా మార్చడానికి శాసన, విధానపరమైన విభాగాలు చర్యలు తీసుకోవాలి.

## పలు ప్రత్యేకతల సమాహారం

# జగన్నాథ రథోత్సవం



ఏ హిందూ ఆలయంలోనైనా ఊరేగింపు కోసం మూల విరాట్టును కదిలించే కార్యక్రమం దాదాపు ఉండదు. ఊరేగింపు సేవల కోసం ప్రత్యేకించి ఉత్సవ విగ్రహాలుంటాయి. అలాగే ఊరేగింపు కోసం ప్రత్యేకించి ఏటా ఒకే రథాన్ని వినియోగించడం అన్ని చోట్లా జరిగేదే. అయితే ఈ రెంటికీ భిన్నమైన పరిస్థితి భారత దేశంలో ఒక సమయంలో ఉంది. అది మామూలు ఆలయం కాదు. పలు ప్రత్యేకతలు కలిగిన ప్రఖ్యాత ఆలయం. అదే ఒడిశాలోని పూరీ జగన్నాథాలయం. బలభద్ర, సుభద్రలతో సహా ఈ ఆలయంలో కొలువైన జగన్నాథ మూల విరాట్ మూర్తులను ఏడాదికొకసారి గుడి లోంచి బయటికి తీసుకువచ్చి భక్తులకు దర్శన భాగ్యం కల్పించి, కనువిందు చేసే ప్రత్యేక సన్నివేశం పూరీకే అపురూపం. అంతేకాదు. జగన్నాథ రథయాత్ర పేరుతో నిర్వహించే కార్యక్రమాలకు ఏటా కొత్త రథాలను తయారు చేసి వినియోగిస్తుండడం పూరీ జగన్నాథుడికే ప్రత్యేకం. అందుకే... జగన్నాథుడి రథ యాత్రను అత్యంత అపురూపంగా భావిస్తారు భక్తులు. పూరీ జగన్నాథ దేవాలయం భారతదేశం లోని ఒడిషా రాష్ట్రంలో బంగాళాఖాతం తీరాన ఉన్న పూరీ పట్టణంలో గల ఒక ప్రాచీన, ప్రముఖమైన హిందూ దేవాలయము. విగ్రహాలు చెక్కతో తయారు చేసి ఉండటం ఇక్కడి ప్రత్యేకత. ఆలయంలో శ్రీకృష్ణుడు, సుభద్ర, బలరామ సమేతంగా దర్శన మిస్తాడు. ఛార్ ధాం" పుణ్యక్షేత్రాలలో ఈ దేవాలయం కూడా ఉంది. ఆషాఢ శుద్ధవిదియ... పూరీ క్షేత్రంలో రథోత్సవ పండుగ రోజు. జగన్నాథ జయజయ ధ్వనాలతో పూరీ నగర వీధులన్నీ మారుమోగు తుంటాయి. అంతరాలయంలో రత్న పీఠికపై ఏడాదిగా కొలువున్న జగన్నాథుడు బయటికి వచ్చే సమయం కోసం వేచి చూస్తుంటారు భక్తులు. ఆ క్షణం అపురూపం, అనిర్వచనీయం. రథయాత్ర నేపథ్యం గురించి రకరకాల కథనాలు ప్రచారంలో ఉన్నాయి. ద్వాపర యుగంలో కంసుడిని వధించడానికి బలరామ కృష్ణులు బయలుదేరిన ఘట్టాన్ని పురస్కరించుకుని ఈ యాత్ర జరుపుతారని ఒక కథనం. ద్వారకకు వెళ్లాలన్న సుభద్రా దేవి కోరిక తీర్చే ముచ్చటే ఈ రథయాత్ర అని మరి కొందరు చెబుతారు. ఇక గుండీచా దేవి మందిరం విషయానికొస్తే... పూరీ జగన్నాథ ఆలయాన్ని నిర్మించిన ఇంద్రద్యుమ్న మహారాజు భార్య గుండీచా. ఆమె కూడా జగన్నాథ బలభద్రుల కోసం ప్రధానాలయానికి మూడు కి.మీ. దూరంలో ఒక మందిరం నిర్మించింది. అదే గుండీచా ఆలయం. రథయాత్రలో భాగంగా అక్కడికి తీసుకువెళ్లిన మూడు విగ్రహాలనూ ఆ గుడిలోని రత్న సింహాసనంపై కూర్చుండ. బెట్టి గుండీచాదేవి పేరిట ఆతిథ్యం ఇస్తారు. గుండీచా మందిరం జగన్నాథుడి అతిథి గృహంగా భావిస్తారు. జగన్నాథ రథయాత్ర జరిగేది ఆషాఢ శుద్ధ విదియ నాడే అయినా అందుకు రెండు నెలల ముందు నుంచే ఏర్పాట్లు మొదలవుతాయి. వైశాఖ బహుళ విదియ నాడు రథ నిర్మాణానికి కావలసిన ఏర్పాట్లు ప్రారంభిస్తారు. అందుకు అవసరమైన వృక్షాలను 1072 ముక్కలుగా ఖండించి పూరీకి తరలిస్తారు. ప్రధాన పూజారి, తొమ్మిది మంది ముఖ్య శిల్పులు, వారి సహాయకులు మరో 125 మంది కలిసి అక్షయ తృతీయ నాడు రథ నిర్మాణం మొదలు పెడతారు. వృక్ష భాగాలనూ నిర్మాణానికి అనువుగా ముక్కలుగా ఖండిస్తారు. వాటిలో 832 ముక్కల్ని జగన్నాథుడి రథం తయారీకీ, 763 కాండాలను బలరాముడి రథ నిర్మాణానికీ, 593 భాగాలను సుభద్రా దేవి రథానికీ వినియోగిస్తారు. 45 అడుగుల ఎత్తున జగన్నాథుడి రథం పదహారు చక్రాలతో మిగతా రెండిటి కన్నా పెద్దదిగా ఉంటుంది. ఎర్రటి చారలున్న పసుపు వస్త్రంతో రథాన్ని అలంకరిస్తారు. బలభద్రుడి రథం ఎత్తు 44 అడుగులు. పద్నాలుగు చక్రాలుంటాయి. ఎర్రటి చారలున్న నీలి వస్త్రంతో ఈ రథాన్ని కప్పుతారు. సుభద్రా దేవి రథం ఎత్తు 43 అడుగులు. పన్నెండు చక్రాలుంటాయి. ఎర్రటి చారలున్న నలుపు వస్త్రంతో పద్మ. ధ్వజాన్ని అలంకరిస్తారు. ప్రతి రథానికీ 250 అడుగుల పొడవూ ఎనిమిది అంగుళాల మందం ఉండే తాళ్లను కడతారు. ఆలయ తూర్పు భాగంలో ఉండే సింహ ద్వారానికి ఎదురుగా ఉత్తర ముఖంగా నిలబెడతారు. రథయాత్ర ప్రారంభ దినాన మేళ తాళాలతో గర్భగుడి లోకి వెళ్లిన పండాలు (పూజరులు) ఉదయ కాల పూజాదికాలు ముగించి, 'మనిమా (జగన్నాథా)' అని పెద్దపెట్టున అరుస్తూ రత్నపీఠం మీద నుంచి విగ్రహాలను కదిలిస్తారు. ఆలయ ప్రాంగణం లోని ఆనంద బజారు, అరుణ స్తంభం మీదుగా వాటిని వూరేగిస్తూ బయటికి తెస్తారు. ముందుగా... దాదాపు ఐదున్నర అడుగుల ఎత్తుండే బలరాముడి విగ్రహాన్ని తీసుకు వస్తారు. విగ్రహాన్ని ఆయన రథమైన తాళ ధ్వజంపై ప్రతిష్ఠింప జేస్తారు. అనంతరం ఆ స్వామి విగ్రహానికి అలంకరించిన తలపాగా ఇతర అలంకరణలను తీసి భక్తులకు పంచుతారు. ఇదే పద్ధతిలో సుభద్రా దేవి విగ్రహాన్ని కూడా బయటికి తీసుకువచ్చి పద్మ ధ్వజం అనే రథం మీద ప్రతిష్ఠిస్తారు. ఇక దాదాపు ఐదడుగుల ఏడంగుళాల ఎత్తుండే జగన్నాథుడి విగ్రహాన్ని ఆలయ ప్రాంగణంలో నుంచి బయటికి తీసుకు వస్తుండగానే జయహెూ జగన్నాథా అంటూ భక్తి పారవశ్యంతో జయజయ ధ్వనాలు చేస్తారు. కులమత భేదాలు లేకుండా అందరూ జగన్నాథుడి విగ్రహాన్ని తాకవచ్చు. ఈ మూడు విగ్రహాలనూ తీసుకువచ్చే వారిని దైత్యులు అంటారు. ఇంద్రద్యుమ్న మహారాజుకన్నా ముందే ఆ జగన్నాథుడిని నీలమాధవుడి రూపంలో అర్చించిన సవరతెగ రాజు విశ్వావసు వారసులు వారు. ఆలయ సంప్రదాయాల ప్రకారం... మూల విరాట్టులను అంతరాలయం నుంచి బయటికి తీసుకు వచ్చి రథాల మీద ప్రతిష్ఠింపచేసే అర్హత వీరికి మాత్రమే ఉంటుంది. సుభద్ర, జగన్నాథ, బలభద్రులు రథారూఢులై యాత్రకు సిద్ధం కాగా, పూరీ సంస్థానాధీశులు అక్కడికి చేరుకుని జగన్నాథుడికి నమస్కరించి రథం మీదికి ఎక్కి స్వామి ముంగిట బంగారు చీపురుతో శుభ్రం చేస్తారు. అనంతరం స్వామిపై గంధం నీళ్లు చిలకరించి కిందికి దిగి రథం చుట్టూ మూడుసార్లు ప్రదక్షిణం చేస్తారు. ఇదే తరహాలో బలరాముడినీ, సుభద్రా దేవినీ అర్చించి వారి రథాల చుట్టూ కూడా ప్రదక్షిణ చేస్తారు. జగన్నాథుడి రథం మీదుండే ప్రధాన పండా నుంచి సూచన రాగానే కస్తూరి కళ్లాపి చల్లి హారతిచ్చి... జై జగన్నాథా అని పెద్దపెట్టున అరుస్తూ తాళ్లను పట్టుకుని రథాన్ని లాగడం మొదలు పెడతారు. విశాలమైన బోడోదండ (ప్రధానమార్గం) గుండా యాత్ర మంద గమనంతో సాగుతుంది. అతి నెమ్మదిగా జగన్నాథుడి గుడి నుంచి కేవలం మూడు మైళ్ల దూరంలో ఉండే గుండీచా గుడికి చేరుకోవడానికి దాదాపు పన్నెండు గంటల సమయం పడుతుంది. గుండీచా ఆలయానికి చేరుకున్నాక ఆ రాత్రి బయటే రథాల్లోనే మూలవిరాట్లకు విశ్రాంతినిస్తారు. మర్నాడు ఉదయం మేళ తాళాలతో గుడిలోకి తీసుకు వెళతారు. వారం రోజులపాటు గుండీచా దేవి ఆతిథ్యం స్వీకరించిన అనంతరం దశమినాడు తిరుగు ప్రయాణం మొదలవుతుంది. ఆ రోజు మధ్యాహ్నానికి మూడు రథాలూ జగన్నాథ ఆలయానికి చేరుకుని గుడి బయటే ఉండి పోతాయి. మర్నాడు ఏకాదశినాడు స్వామి వార్లను బంగారు ఆభరణాలతో అలంకరిస్తారు. ఈ వేడుకను చూసేందుకు బారులు తీరుతారు భక్తులు. ద్వాదశి నాడు విగ్రహాలను మళ్లీ గర్భగుడి లోని రత్న సింహాసనంపై అలంకరించడంతో యాత్ర పూర్తి అవుతుంది. చివరగా శ్రీ మందిరం రత్న వేదికకు యథావిధిగా చేరుతాయి. రథాల పైకి తరలించే మూల విరాట్లను తరలించడంతో మొదలై రత్న వేదికపైకి చేర్చడంతో వార్షిక రథయాత్రకు తెర పడుతుంది. ఒడిశాలో అతి ముఖ్యమైన పండుగలలో ఒకటిగా భావించబడే జగన్నాథ రథయాత్ర జూన్ 27, 2025న ఆ షాఢ మాసంలో శుక్ల పక్షంలోని ద్వితీయ తిథి శుక్ర వారం నాడు జరుపుకుంటారు.

# అసమాన యోధుడు జనరల్ మానెక్‌షా



ఆయన యుద్ధ వీరుడు. సాహస సైనికుడు. సమర్థ నాయకుడు. అయిదు యుద్ధాలలో పాల్గొని, తుపాకీ గుళ్ళు శరీరంలో దిగినా, విశ్రమించని పోరాట యోధుడు. పాకిస్తాన్ యుద్ధ విజయ సారథి. ఆయనే ధైర్య సాహసాలకు మారు పేరుగా నిలిచిన భారత సైనికుడు, జాతీయ హీరో ఫీల్డ్ మార్షల్ మానెక్‌షా. అయన పూర్తి పేరు శాం హెూర్ముస్‌జీ ఫ్రేంజీ జెమ్‌షెడ్జీ మానెక్ షా (ఏప్రిల్ 3, 1914 %-% జూన్ 27, 2008). 1971లో పాకిస్తాన్తో యుద్ధంలో భారత్‌కు అతిపెద్ద సైనిక విజయాన్ని సాధించి పెట్టిన ఆయన బంగ్లాదేశ్ ఆవిర్భావానికి అద్యుడయ్యారు. 1914 ఏప్రిల్ 3వ తేదీన అమృతసర్ లోని పార్సీ దంపతులకు మానెక్‌షా జన్మించారు. ఆయన తల్లిదండ్రులు గుజరాత్ రాష్ట్రంలోని వల్సాద్ అనే చిన్న పట్టణం నుంచి అమృతసర్, పంజాబ్ రాష్ట్రంకు వలస వెళ్ళారు. అమృతసర్, నైనిటాల్‌లలో పాఠశాల విద్య పూర్తయ్యాక డెహ్రాడూన్‌లోని ఇండియన్ మిలిటరీ అకాడమీలో క్యాడెట్‌గా తొలి బ్యాచ్‌లో మానెక్ షా చేరారు. 1934లో ఆయన సైన్యంలో రెండో లెఫ్టినెంట్‌గా బాధ్యతలు చేపట్టారు. జూన్ 7, 1969 న జనరల్ కుమార మంగళం నుండి 8వ సైనిక దళాల ప్రదానాదికారిగా బాధ్యతలు స్వీకరించి 15, జనవరి 1973 న పదవీ విరమణ చేసారు. బ్రిటిష్ పాలనా కాలం మొదలుకొని నాలుగు దశాబ్దాల పాటు సైన్యంలో సేవలు అందజేసిన శాం మానెక్‌షా- రెండవ ప్రపంచ యుద్ధంలోను, భారత స్వాతంత్ర్యానంతరం చైనా, పాకిస్థాన్‌లతో జరిగిన మూడు యుద్ధాల సందర్భంగాను ప్రదర్శించిన వ్యూహ చతురత, బుద్ధి కుశలత అమోఘమైనవి. రెండో ప్రపంచ యుద్ధం జరుగు తున్నప్పుడు జపాన్ ఆక్రమిత దళాలను తిప్పి కొట్టేందుకు ఉద్దేశించిన సైనిక విభాగం అధిపతిగా బర్మాలో ఆయన ప్రాణాలొడ్డి పోరాడారు. కడుపులోకి ఏడు గుళ్లు దూసుకుపోయి తీవ్రంగా గాయపడ్డారు. అపూర్వ ధైర్యసాహసాలు ప్రదర్శించిన సైనికులకు ఇచ్చే అత్యున్నత పతకం 'మిలిటరీ క్రాస్'ను మృతులకు ప్రకటించ రాదన్నది నియమం. మానెక్‌షా బతికి బట్టకట్టక పోవచ్చునని భావించిన నాటి మేజర్ జనరల్ డి.టి.కోవన్, తన 'మిలిటరీ క్రాస్ రిబ్బన్'ను తక్షణం మానెక్‌షాకు ప్రదానం చేశారు. అదృష్టవశాత్తు మృత్యుముఖం లోంచి బయట పడిన మానెక్‌షా, మరోసారి బర్మాలో జపాన్ సైనికులను ఢీకొన్నారు. మళ్ళీ గాయ పడినప్పటికీ వెన్ను చూపలేదు. జపాన్ సైనికులు లొంగిపోయాక, 10 వేల మందికిపైగా యుద్ధ ఖైదీలకు పునరావాసం కల్పించడంలో ఆయన కీలకపాత్ర పోషించారు. 1947లో దేశవిభజన, 1947-48లో జమ్ము కాశ్మీర్‌లో సైనిక చర్యల సందర్భంగా ఆయన తన పోరాటపటిమను మరోమారు లోకానికి చాటి చెప్పారు. 1971లో పాకిస్థాన్‌తో జరిగిన యుద్ధం ఆయన వ్యూహ నైపుణ్యానికి, దీక్షాదక్షతలకు అద్దం పట్టింది. ఆ యుద్ధంలో పాక్ చిత్తుగా ఓడిపోవడమే కాదు, 45,000 మంది పాక్ సైనికులు, మరో 45,000 మంది పౌరులు యుద్ధ ఖైదీలుగా పట్టుబడ్డారు. తరువాత బంగ్లా ఆవిర్భావానికి దోహద పడిన సిమ్లా అంగీకారం కుదర్చడంలోనూ ఆయనది కీలక భూమికే. ఆయన సమర్థ సారథ్యం దేశసైనిక దళాల్లో సరికొత్త విశ్వాసాన్ని, ఉత్సాహాన్ని, ఉత్తేజాన్ని నింపింది. ఆయన సేవలను గుర్తించిన ప్రభుత్వం 1973 జనవరిలో మొట్టమొదటి ఫీల్డ్‌మార్షల్‌గా పదోన్నతి కల్పించి, ఆయనను సముచిత రీతిలో గౌరవించింది. 1971 ఆరంభంలో తూర్పు పాకిస్థాన్ నుంచి పెద్దయెత్తున శరణార్థులు భారత్‌లోకి వస్తున్న సమస్యపై ఆ ఏడాది ఏప్రిల్ 27న జరిగిన క్యాబినెట్ సమావేశానికి త్రివిధ దళాధిపతుల కమిటీ అధ్యక్షుడిగా ఉన్న మానెక్‌షానూ ఆహ్వానించారు. ఈ సమస్యని పరిష్కరించడానికి తక్షణం సైనికులని పంపాలన్న ప్రధానమంత్రి ఇందిరాగాంధీ నిర్ణయాన్ని వాతావరణం అనుకూలంగా లేదన్న కారణముతో ఒప్పుకోకుండా, వెంటనే యుద్ధానికి దిగక తప్పదంటే మానసిక లేదా శారీరక అనారోగ్య కారణాలపై రాజీనామా చేయడానికీ తాను సిద్ధమే అనడం ద్వారా తన నాయకత్వ లక్షణాలని చాటిన ఈయన, తన సమర్థ వాదనతో క్యాబినెట్‌ను ఒప్పించి 1971 డిసెంబరులో, అన్ని విధాలా సానుకూల పరిస్థితుల్ని చూసుకొని పాక్‌పై పూర్తిస్థాయి యుద్ధాన్ని ప్రారంభించి, అద్భుత విజయం సాధించి చూపి తన నిర్ణయం ఎంత సరియినదో నిరూపించి వ్యూహ కర్తగా ఆయన చతురతను చాటిచెప్పిన వైనం అద్వితీయం. మీ యుద్ధ విమానాలు నాశనం చేశాం, మిమ్మల్నందరిని మా సైనికులు చుట్టూ ముట్టి వున్నారు. లొంగిపోక పోతే నిర్దాక్ష్యంగా చంపేస్తాం అంటూ పాకిస్తాను సైనికులని కఠినంగా హెచ్చరించి శత్రువులని లొంగదీసుకున్న గొప్ప తనం ఆయనకే సొంతం. శాం మానెక్‌షా గొప్ప వక్త కూడా. ముక్కు సూటిగా నిర్మొహమాటంగా మాట్లాడే వ్యక్తి. భారత సమాజాన్ని నాయకత్వ కొరతే పట్టి పీడిస్తోందంటూ ఒక సందర్భంలో ధైర్యంగా దాపరికం లేకుండా చెప్పారు. అన్ని రంగాల్లో నాయకత్వ కొరతే దేశంలోని అస్తవ్యస్త పరిస్థితులకు కారణమని స్పష్టం చేశారు. వృత్తిపరమైన సామర్థ్యం, విజ్ఞానం, నిజాయతీ, నిష్పాక్షికత, ధైర్యం, విశ్వసనీయత, ప్రజా సమస్యల పరిష్కారం పట్ల నిబద్ధత - ఇవీ నాయకుడికి ఉండాల్సిన లక్షణాలని వివరించి, లక్షలమంది సైనికులకు, సైనికులుగా చేరాలనుకున్న వారికే కాకుండా సామాన్యులకి కూడా స్ఫూర్తిగా నిలిచారు. భారత్‌కు ఎన్నో విజయాలను అందించిన యుద్ధ సేనాని మానెక్ షా జూన్ 26, 2008 గురువారం అర్ధరాత్రి 94ఏళ్ల వయస్సులో మృతి చెందారు.

# ప్రైవేటు పాఠశాలలు నిబంధనలు విధిగా పాటించాలి

**జిల్లా విద్యా అధికారి రమేష్ కుమార్**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** ప్రైవేటు పాఠశాలలు కచ్చితమైన నిబంధనలు పాటించాలని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ కుమార్ అన్నారు. గురువారం కల్వకుర్తి పట్టణంలోని ఎస్. పీ.ఆర్ ప్రైవేటు పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.పాఠశాలలో రికార్డులను డిఇఓ రమేష్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ, ప్రతీ ప్రైవేటు పాఠశాల తప్పనిసరిగా యాజమాన్య బోర్డు, గవర్నింగ్ బాడీని ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ బోర్డు సభ్యులు తప్పనిసరిగా నెలవారి సమావేశాలు నిర్వహించు కోవాలన్నారు. అదేవిధంగా విధిగాతల్లిదండ్రులతో ప్రతినెలా తప్పనిసరిగా సమీక్షా సమావేశాలు నిర్వహించాలని సూచించారు. భద్రతా, ఆరోగ్య పరిశుభ్రతా కమిటీల ఆధ్వర్యంలో విద్యార్థులకు మాదక ద్రవ్యాలకు, ఇంటర్నెట్‌కు బానిసలు కాకుండా అవగాహన కల్పించాలన్నారు. నియమ నిబంధనలకు లోబడి ఫీజులు ఉండాలని, ఎట్టి పరిస్థితుల్లో పాఠశాలలో పుస్తకాలు, నోట్‌పుస్తకాలు, యూనీఫాం విక్రయించవద్దని డిఇఓ స్పష్టం చేశారు. స్కూల్ బస్సులు భద్రతా నియమాలు పాటించేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.బస్సులో విద్యార్థుల పూర్తిరక్షణకు రోడ్‌సైడ్ పాఠశాలలు తప్పనిసరిగా రోడ్డుపై జీబ్రా క్రాసింగ్ ఏర్పాటు చేసు కోవాలన్నారు. పాఠశాలల్లో తప్పనిసరిగా అగ్నిమాపక భద్రతా చర్యలు తీసుకోవాలన్నారు. ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాలను పాఠ్య ప్రణాళికలోభాగం చేయాలన్నారు. పాఠశాల భవనాలు పూర్తి భద్రతతో ఉండాలని, ఓపెన్ కారిడార్ ఉన్న అంతస్తుల్లో గ్రిల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. పాఠశాల విద్యార్థులతో మాట్లాడి విద్యార్థుల చదువు, ఫీజులు తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు.

## బస్సు పునరుద్ధరించాలని

## ఆర్.ఎం కు వినతి

మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎం మహంకాళి.



**అగ్నిధారన్యూస్ "(సంగారెడ్డి )"**సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల పరిధిలోని మామిడి పల్లి బస్సు సర్వీసును పునరుద్ధరించాలని సంగారెడ్డి జిల్లా రీజనల్ మేనేజర్ కార్యాలయంలో ఆర్ఎం కు మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎం మహంకాళి, మామిడి పల్లి, ఇందూర్, కర్చల్ నాగన్పల్లి, బొగులంపల్లి, రాయిపల్లి, సింగీతం, గ్రామాల ప్రజలు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రీజనల్ మేనేజర్ తో మాజీ ఏ.ఎం.సి వైస్ చైర్మన్ మహంకాళి మాట్లాడుతూ తమ గ్రామాలకు ఇందూరు మామిడిపల్లి బస్సు సర్వీసు జహీరాబాద్ నుండి నిరంతరము నైట్ ఆల్ట్ నడుస్తుండేది లాక్ డౌన్ కారణంగా బస్సు సర్వీసులు బందు పెట్టారు. చాలా రోజులుగా తమ గ్రామాల ప్రజలు బస్సు సౌకర్యం లేక ఇతర ప్రైవేట్ వాహనాల్లో ప్రయాణం చేస్తూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు ఇతర ప్రాంతాలకు వెళ్లాలన్న విద్యార్థులు ఉన్నత చదువులకు వెళ్లాలన్న ఎంతో ఇబ్బందులకు గురవుతున్నారు. మాపై దయతలచి బస్సు సర్వీసును పునరుద్ధరించాలని రీజనల్ మేనేజర్ కు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా రీజనల్ మేనేజర్ సానుకూలంగా స్పందిస్తూ జహీరాబాద్ డిపో మేనేజర్ కు వినతి పత్రాన్ని పంపించి రోడ్డును పరిశీలించి బస్సును పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారు. ఆర్టీసీ రీజనల్ మేనేజర్ ఆర్టీసీ అధికారులకు మంత్రి కి మహంకాళి కృతజ్ఞతలు తెలిపారు.

## సింగరేణి బకాయిలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలి.

**సంస్థ సొమ్మును ప్రభుత్వానికి దానం చేయడంలో ఉన్న శ్రద్ధ...**

**కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో లేదు.**

**నాలుగు లేబర్ కోడ్ ల రద్దు కోసం జూలై 9 న సింగరేణి లో**

**దేశ వ్యాప్త సమ్మె ను జయప్రదం చేయండి.**

**జిడికె 11వ ఇంక్లైన్ గేట్ మీటింగ్ లో**

**ఏఐటియుసి అద్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య.**

**అగ్నిధార న్యూస్,(రామగుండం):** సింగరేణి బొగ్గును, విద్యుత్తు ను వాడుకున్న రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి కి 26 వేల కోట్ల రూపాయలు బకాయి పడ్డదని, వెంటనే అట్టి బకాయిలు చెల్లించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని జిడికె 11వ ఇంక్లైన్ లో జరిగిన గేట్ మీటింగ్ లో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ సింగరేణి బొగ్గును, విద్యుత్తు ను వాడుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం సంస్థ కు 26 వేల కోట్ల రూపాయల బకాయిలు పడ్డారని వాటిని ఎందుకు చెల్లించడం లేదని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం 19 వేల కోట్ల రూపాయలు బకాయి పెడితే, ఇవ్వలేదని, ప్రస్థుత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కూడా దాదాపు ఏడు వేల కోట్ల రూపాయలు బకాయి పడ్డదని, కనీసం పది వేల కోట్ల రూపాయలు చెల్లించినా సింగరేణి కార్మికుల సంక్షేమం కోసం, కొత్త గనుల కోసం, మెటీరియల్ కొనుగోలు కోసం, యంత్రాల కొనుగోలు కోసం ఉపయోగించే అవకాశం ఉందని, ఇట్టి బకాయిలు రాష్ట్ర ప్రభుత్వం నుంచి రాకపోవడం వల్ల సింగరేణి సంస్థ అనేక ఆర్థిక ఇబ్బందుల్లో ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం మాదని, మేమే కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం తో మాట్లాడుతున్నామని చెబుతున్న ఐఎన్టీయుసి నాయకులు ప్రభుత్వం నుంచి బకాయిలు ఎందుకు ఇప్పించడం లేదో కార్మికుల కు చెప్పాలని ఆయన ప్రశ్నించారు. అదేవిధంగా సింగరేణి సొమ్మును ప్రభుత్వానికి దానం చేయడంలో ఉన్న శ్రద్ధ యాజమాన్యంకు కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో శ్రద్ధ ఎందుకు లేదని ఆయన ఆరోపించారు.సింగరేణి కార్మికులకు గనులపై లాకర్ లు ఏర్పాటు చేయడానికి డబ్బులు లేవని చెబుతున్న యాజమాన్యం ప్రభుత్వానికి మాత్రం కోట్ల రూపాయల సి.ఎస్.ఆర్ నిధులను, డి.ఎం.ఎఫ్.టి నిధులను ఇవ్వడం జరుగుతుందని ఆయన ఆరోపించారు. ప్రాతినిధ్య సంఘం ఐఎన్టీయుసి ప్రభుత్వం సింగరేణి సంస్థకు బకాయిపడిన వేల కోట్ల రూపాయలను ఇప్పించడం చేతకాదని, గుర్తింపు సంఘంగా ఏఐటీయూసీ చేసిన పనులను మేమే చేశామని చెప్పుకోవడం మాత్రం వస్తుందని ఆయన ఆరోపించారు. కార్మికుల సమస్యలపై పోరాడేది ఎవరో కార్మికులకు బాగా తెలుసన్నారు. సింగరేణి కార్మికులకు అలవెన్స్ లపై ఇన్కమ్ టాక్స్ రద్దు, సొంతింటి కల సాకారం కోసం కృషి చేస్తున్నామని వెల్లడించారు. అలాగే సింగరేణి సంస్థ లాభాల వాటాను ప్రకటించి కార్మికులకు 35 శాతం వాటాను ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అదే విధంగా కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 27 న కొత్తగూడెం లో డైరెక్టర్ ఫా తో జరిగె సమావేశంలో మాట్లాడుతామని ఆయన పేర్కొన్నారు. అదే విధంగా కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చడాన్ని నిరసిస్తూ జూలై 9 న జరిగే దేశ వ్యాప్త సమ్మె ను సింగరేణి లో జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఇంకా ఈ ద్వారా సమావేశంలో ఏఐటీయూసీ ఉప ప్రధానకార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, అర్జీ వన్ సహాయ కార్యదర్శి రంగు శ్రీనివాస్, సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు అక్బర్ అలీ లు మాట్లాడగా, బ్రాంచి ఆఫీస్ బేరర్స్ ఎస్ వెంకట్ రెడ్డి, సిద్దమల్ల రాజు , ఎం.చక్రపాణి, సయ్యద్ సోహేల్, చెప్యాల భాస్కర్, సిపిఐ నగర కార్యదర్శి కనకరాజు, ఏఐటియుసి ఫిట్ సెక్రటరీ నాయిని శంకర్, నాయకులు గొడిశల నరేష్, ఎం.ఎ. గౌస్,సంతోష్ రెడ్డి, కుక్కల శ్రీనివాస్, వెంకట స్వామి, పొన్నం రంజిత్, జక్కుల శ్రీనివాస్, మందల కిరణ్, ఎం.డి.రియాజొద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి చూసి ఓర్వలేక విమర్శలు

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండ పల్లి మండలంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తలకొండపల్లి మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి బిఆర్ ఎస్ పార్టీ నాయకులు ఓర్వలేక పోతున్నారు అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో కి వచ్చిన తర్వాత రాష్ట్రంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగింది అని అన్నారు.రైతులకు 2లక్షల రుణమాఫీ,మహిళలకు ఉచిత బస్సు, సన్న వడ్లకు బోనస్,500 వందలకు గ్యాసు సిలిండర్ ఎకరాకు 6000 వేల రూపాయల రైతు భరోసాతో గతం లో ఎప్పుడు లేని విధంగా 9 రోజులలో 9 వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందని డోకూరి ప్రభాకర్ రెడ్డి అన్నారు. ప్రజా ప్రభుత్వంలో అభి వృద్ధి ని చూసి ఓర్వలేకనే బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం పై తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదు అని, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి అన్నారు.

## నేడు దుకాణ సముదాయం ప్రారంభం



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** ఆమనగల్లు మార్కెట్ యార్డ్ ఎదుట నిర్మించిన దుకాణ సముదాయాన్ని ఈనెల 27న ప్రారంభిస్తున్నట్లు ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ యాట గీత నర్సింహా వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి తెలిపారు. ప్రారంభోత్సవానికి అన్నీ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి మార్కెట్ యార్డు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ,మార్కెట్ యార్డ్ ఆవరణలో రూ.65 లక్షలతో 8 దుకాణాలు నిర్మించినట్లు తెలిపారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి,ఎంపీ మల్లు రవిలు ముఖ్య అతిథులుగా హాజరవు తున్నట్లు తెలిపారు.మార్కెట్ యార్డ్ ఆవరణలో సీసీ రోడ్ల నిర్మాణం,రైతులకు వసతుల కల్పనకు ప్రతిపాదనలు రూపొందించినట్లు చెప్పారు. కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు మరియు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా హాజరుకావాలని కోరారు.

## ఆరు గ్యారంటీలు అబద్ధం

**తెలంగాణ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్,**

**ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో గద్దెనెక్కడం కోసం ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను మభ్యపెట్టి మోసపూరిత హామీలతో ఓట్లు వేయించుకుని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి రెండు సంవత్సరాల కాలం దగ్గర పడుతున్న ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధపు హామీలను ప్రజలకు వివరించిన మిషన్ భగీరథ రాష్ట్ర వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బి ఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్ ,మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో జరగబోయే సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి మున్సిపల్ ఎలక్షన్ల గెలుపు కోసం మళ్లీ ఓటర్లను దగా చేయడం కోసం కాంగ్రెస్ నాయకులు గ్రామాలలో ప్రజల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారని వారి మాటలను నమ్మి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓట్లు వేస్తే మళ్ళీ మోస పోతారని,మళ్ళీ తెలంగాణ రాష్ట్రంలో రైతు రాజ్యం రావాలన్నా, వ్యవసాయ కుటుంబాలు బాగు పడాలన్న మళ్లీ కెసిఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గ్రామాల్లో సర్పంచులుగా, ఎంపిటిసిలుగాజెడ్పిటిసిలుగా గెలిపించుకోవాలని ప్రజలకు తెలిపిన బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు ఉప్పల వెంకటేష్

## బదిలీపై వెళ్తున్న అధికారికి ఘన సన్మానం..

**అగ్ని ధార న్యూస్, మందమర్రి మండలం జూన్ 26** మందమర్రి ఏరియ,జనరల్ మేనేజర్ కార్యాలయంలో.. మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ జి.దేవేందర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో,మందమర్రి ఏరియాలో ఫారెస్ట్ మేనేజర్ గా విధులు నిర్వహించిన ఆర్.రమణారెడ్డిని, మందమరి ఏరియా నుండి బదిలీ పై కొత్తగూడెం వెళ్తున్న సందర్భంగా మందమర్రి ఏరియ జనరల్ మేనేజర్ జి.దేవేందర్ అధికారులు జ్ఞాపికను అందజేసి,శాలువా కప్పి, ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జీ.ఎం మాట్లాడుతూ...ప్రతి ఒక్క అధికారి ఉన్న స్థలము నుండి వేరొక స్థలంలోకి బదిలీపై వెళ్లడం అనివార్యం అని అన్నారు. ఈ సందర్భంగా ఆర్. రమణారెడ్డి మందమరి ఏరియాలో చేసిన,సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం విజయ ప్రసాద్,పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్ మరియు మందమరి ఏరియా హెచ్ ఓ డి లు పాల్గొన్నారు.

# సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్ గా రమేష్



**అగ్నిధారన్యూస్ సుల్తానాబాద్** సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్ గా వనపర్తి జిల్లా మీర్ పేట్ నుండి వచ్చిన తిప్పరాజురమేష్ గురువారం మున్సిపల్ కార్యాలయంలో తన ఛాంబర్ లో బాధ్యతలు స్వీకరించారు. మేనేజర్ సంబంధిత ధ్రువీకరణ పత్రాలు అందించి సంతకాలు సేకరించారు. గతంలో సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్ గా విధులు నిర్వహించిన మమ్మద్ నియాజ్ బదిలీపై వెళ్లడంతో మీర్ పేట్ నుండి వచ్చిన రమేష్ బాధ్యతలు స్వీకరించిన అనంతరం మాట్లాడుతూ..గతంలో మీరు పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో సానిటరీ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహించి పదోన్నతి పై సుల్తానాబాద్ మున్సిపల్ లో కమిషనర్ గా బాధ్యతలు చేపట్టారని తెలిపారు.

# రామగుండంలో గుండాయిజం

## కాంగ్రెస్ పార్టీకి ఓటమి భయం

## వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి

## బిజెపి గెలుపు తథ్యం

**అగ్నిధార న్యూస్,(రామగుండం):** రామగుండంలో రౌడీయిజం,గుండాయిజం రాజ్యమేలుతుందని బిజెపి జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి ఆరోపించారు.గురువారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ప్రశ్నించే వారిపై దాడులు చేస్తున్నారని,కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ ప్రాంతంలో కూల్చివేతల పై ఉన్న శ్రద్ధ అభివృద్ధిపై చూపడం లేదని ఆక్షేపించారు.కూల్చివేతల్లో వ్యాపారాలను కోల్పోయిన వారికి ప్రత్యామ్నాయం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ పార్టీకి ఎన్నికలు అంటేనే భయం పట్టుకుందని ఎద్దేవా చేశారు.ఓడిపోతామని భయంతో అధికార పార్టీ స్థానిక ఎన్నికలు నిర్వహించడానికి జాప్యం చేస్తుందని విమర్శించారు.ప్రజల్లో ఆ పార్టీకి రాష్ట్రవ్యాప్తంగా వ్యతిరేకత ఏర్పడిందన్నారు.స్థానిక సంస్థలలో పాలకవర్గం లేకపోవడంతో అభివృద్ధి కుంటుపడిందని వాపోయారు.ఎన్నికల నిర్వహణపై కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇటీవల హైకోర్టు కూడా మొట్టికాయలు వేసిందని,సెప్టెంబర్ 30 లోగా ఎన్నికలు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసినట్లు గుర్తు చేశారు.ఎన్నికలు ఎప్పుడొచ్చినా తమ పార్టీ సిద్ధమని,గెలుపు ఖాయమన్నారు.పెద్దపల్లి జిల్లాలోని 3మున్సిపార్టీలు,ఒక కార్పొరేషన్ పై జెండా ఎగురవేయడం తధ్యమని సంజీవరెడ్డి ధీమా వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పాలనలో అన్ని వ్యవస్థలు ఎమ్మెల్యేల కింద పనిచేస్తున్నాయని, నామమాత్రంగానే అధికారులు పనిచేస్తున్నారని ఆరోపించారు.విలేఖరుల ఈ సమావేశంలో నాయకులు మేరుగు హనుమంత్ గౌడ్,కందుల సంధ్యారాణి,కోమల్ల మహేష్ భగవాన్ రెడ్డి,అమరగాని ప్రదీప్,మూకిరి రాజు,గుండబోయిన భూమయ్య,మచ్చ విశ్వాస్ అపర్ణ,శశి కుమార్,మిట్టపల్లి సతీష్,సిరివెరి అంజి,నర్సయ్య,అందే రాజ్ కుమార్,కొండపర్తి సంజీవ్ పాల్గొన్నారు.

# ఇల్లు కోల్పోయిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం స్థలంలో ఇందిరమ్మ ఇల్లు కట్టించి ఇస్తాం

**ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** చారకొండ మండల పరిధిలో ఇటీవల కాలంలో సీతా రామచంద్రస్వామి దేవస్థానం భూముల్లో నిర్మించుకున్న ఇండ్లను కోర్టు ఉత్తర్వుల ద్వారా దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు పోలీసులు కలిసి 33 ఇండ్లను ఖాళీ చేయించి కూల్చి వేయడం జరిగింది. కూల్చివేతలో ఇండ్లు కోల్పోయిన బాధితులు అందరికీ చారకొండ మండలం పరిధిలో శివారులో ప్రభుత్వ భూమిలో ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇవ్వడం జరుగుతుంది కావున ప్రజలు ఎవరు కూడా ఆందోళన చెందవద్దు కొంతమంది ప్రతిపక్ష నాయకుల మాటలు నమ్మి అనవసర మైనటువంటి ఆందోళన చెందుతున్నారు. ఇండ్లు కోల్పోయిన ప్రతి ఒక్క కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తరఫున అండగా ఉంటాం వారందరి కూడా త్వరలోనే ప్రభుత్వ స్థలంలో ఇందిరమ్మ ఇండ్లు కట్టించి ఇవ్వడం జరుగుతుంది. దీన్ని ప్రతి ఒక్కరు గమనించాలని కోరుచున్నాము. కొంతమంది ప్రతిపక్ష నాయకులు ఇక్కడ ఉన్నటువంటి ప్రజలను రెచ్చగొడుతూ వారిలో బయందోళన సూచిస్తున్నారు ఎవరు కూడా ఆందోళన పడవద్దు కాంగ్రెస్ ప్రభుత్వం మీకు అండగా ఉంటుంది. ప్రభుత్వ స్థలాన్ని సర్వే చేయడానికి స్థానిక తాసిల్దార్ గారికి ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయకుమార్ రెడ్డి, వెంకట్ గౌడ్ మండల పార్టీ అధ్యక్షులు బలరాం గౌడ్, ఉమామహేశ్వర చైర్మన్ మాధవరెడ్డి మార్కెట్ చైర్మన్ అంతటి మల్లేష్, మండల స్థానిక నాయకులు భీముడు నాయక్ నర్సింహారెడ్డి గురువయ్య, కదారి వెంకటయ్య యూత్ కాంగ్రెస్ జైపాల్, శ్రీపతి రావ్, మహేందర్ తది తరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు





**భూమి పూజ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మట్ట వెంకటయ్య గౌడ్**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** వెల్దండ మండల కేంద్రంలో సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకుల తో కలిసి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధి దారులకు భూమి పూజ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మట్ట వెంకటయ్య గౌడ్ మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వంలో అర్హులైన నిరుపేద కుటుంబానికి చెందిన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మొదటి విడతగా మంజూరు చేయడం జరిగిందని, ఇల్లు రాని వారికి విడతల వారీగా అర్హులైన వారికి మంజూరు చేయడం జరుగు తుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ, మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు సంజీవ్ యాదవ్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు రషీద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తిరుపతిరెడ్డి, కిష్టాలు, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మట్ట భరత్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు బదిగ కలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# యువత మత్తు పదార్థాలకు బానిసలుగా మారద్దు





**... భవిష్యత్తు తరాలకు ఆదర్శంగా ఉండాలి – రామగుండము పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా,**

**అగ్నిధార న్యూస్ ,(రామగుండం):** యువత మత్తు పదార్థాలకు బానిసలుగా మారద్దు.. భవిష్యత్తు తరాలకు ఆదర్శంగా ఉండాలని రామగుండము పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సూచించారు. గురువారం అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినం సందర్భంగా మత్తుపదార్థాల నిర్మూలన వారోత్సవాలలో భాగంగా రామగుండము పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జోన్ రామగిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని జే ఎన్ టి యు ఇంజనీరింగ్ కళాశాలలో విధ్యార్థులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి సిపి ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్యేశిస్తూ మాట్లాడుతూ. మత్తు పదార్థాల వినియోగం ద్వారా నేడు యువత భవిష్యత్తు ప్రమాదంలో వుందని ఈ ప్రమాదం భారిన పడకుండా యువత అప్రమత్తంగా వుండాలని, క్షణికావేశంలో తాత్కాలిక ఆనందాల కోసం కొంతమంది వలన మత్తు పదార్థాలకు అలవాటు పడినట్లయితే భవిష్యత్తు జీవితం నాశనం అయిపోతుంది. ప్రస్తుత సమాజంలో ప్రస్తుత విద్యార్థులు యువత నాయకులు భవిష్యత్తు తరాల వారు మీరు చేసే పనులను బట్టి మిమ్మల్ని వారు ఆదర్శంగా తీసుకుంటారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండి మీ లక్ష్యం కోసం ప్రయత్నం చేసినప్పుడు మీరు సాధించాల్సిన, అనుకున్న స్థాయి తప్పకుండా వస్తుందన్నారు. కొంతమంది ఉన్నత స్థానంలో ఉన్నటువంటి ఇన్స్టిట్యూట్లో లోని యువత విద్యార్థులను లక్ష్యంగా చేసుకొని డ్రగ్స్ ,గంజాయి ,ఇతర మత్తు పదార్థాలను అలవాటు చేస్తు ఉంటారు ఎందుకంటే ఇలాంటి గొప్ప ఇన్స్టిట్యూషన్లు చదివిన విద్యార్థులు యువతే చెడు అలవాట్లకు బానిసలు గా మారారు. అనే విషయం సమాజంలోకి వెళ్తే మిగతావారు కూడా చెడు వ్యసనాలకు అలవాటు పడతారరు చెడు కు ఆకర్షితులు అవతారు అనే ఉద్దేశ్యంతో టార్గెట్ చేస్తారు అందువలన ఇలాంటి మంచి ఇన్స్టిట్యూషన్లు చదివిన విద్యార్థులకు మత్తు పదార్థ వలన కలుగు నష్టాలపై అవగాహనా కల్పించాలని ఉద్దేశ్యం తో నేడు ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది అన్నారు. ఈ సమాజంలో బాధ్యత గల పౌరుడిగా ప్రతి ఒక్కరికి బాధ్యత ఉంది. మీకు ఎలాంటి చెడు అలవాట్లు లేక పాయిన మీ చుట్టుపక్కల వారు ,మీ బంధువులు అలాగే మీ తోటి మిత్రులు గంజాయిని సేవిస్తున్నట్లయితే మత్తు పదార్థాల వినియోగం ద్వారా నష్టాలపై వారి అవగాహన కల్పించాలి వారిని మనిపించే ప్రయత్నం చేయాలి, వారి లో మార్పు రాలేదు అంటే పోలీస్ వారికీ సంచారం అందించాలి. లేని పక్షంలో సమాజం లొం ఒకరిగా ఉన్న మనం కూడా ఇబ్బందులు పడాల్సి వస్తుంది అన్నారు.మీమీ ప్రాంతాలలో ,చుట్టూ ప్రక్కలలో ఎక్కడ్కెనా మత్తు పదార్థాలు సేవిస్తున్నా, రవాణా, విక్రయాలు పాల్పడుతున్నా.ఎవరైన మత్తు పదార్థాలు అమ్మినా, స్థానిక పోలీస్ వారికీ సమాచారం అందించడం ద్వారా వారిపై చట్టపరమైన తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని, సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా వుంచబడుతాయని, మనందరం కలిసి గంజాయి రహిత కమిషనరేట్ గా మారుద్దామని పోలీస్ కమిషనర్ తెలిపారు. అనంతరం మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా విద్యార్థులతో ప్రమాణం చేయించడంతో పాటు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన వాల్ పోస్టర్లను పోలీస్ కమిషనర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డిసిపి కర్ణాకర్, గోదావరిఖని ఏ సి పి ఎం రమేష్, మంథని సీఐ రాజు, గోదావరిఖని టూ టౌన్ ఇన్స్పెక్టర్ ప్రసాదరావు, రామగిరి ఎస్సై శ్రీనివాస్, దివ్య, మంథని ఎస్ఐ రమేష్, ముత్తారం ఎస్సై సురేష్, నార్కోటిక్ సబ్ ఇన్స్పెక్టర్ రాజేష్, ప్రిన్సిపాల్ డాక్టర్ పి. విష్ణు వర్ధన్ విద్యార్థులు ప్రొఫెసర్ పాల్గొన్నారు

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** వెల్దండ మండల కేంద్రానికి చెందిన ఎండి మొగలు అనారోగ్యంతో మరణించడం జరిగింది.విషయం తెలుసుకున్న సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం ఇచ్చారు. తదనంతరం పూలమాలతో నివాళులర్పించారు. అంతేకాకుండా వారి కుమారుడు కి ఎండి షార్పుదిన్ కి ఆర్థిక సహాయంగా 5000 రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో, ఎండి రషీద్, ఎండి అమీద్, ఎండి మునీర్, గుద్దటి కిష్టాలు, మారేపల్లి శ్రీను, రేవల్లి రాజు, నాగార్జున, పుట్ట శివ, మట్ట శివ, భరత్ తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇండ్ల కు భూమి పూజ చేసిన కాంగ్రెస్ నాయకులు



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి మండలం జిల్లెల్ల గ్రామంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మాజీ సర్పంచ్ గుమ్మ కొండా రాములు ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు భూమి పూజ చేసిన గ్రామ పంచాయతీ కార్యదర్శి తిరుపతి గౌడ్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు గుమ్మకొండ మహేందర్ నాప మల్లయ్య ఈ కార్యక్రమంలో, నాప మల్లయ్య, బాల్ జంగయ్య, యూరా సురేందర్, రాధా, మహిళలు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధి దారులు పాల్గొనడం జరిగింది.

## నేడు దుకాణ సముదాయం ప్రారంభం



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** ఆమనగల్లు మార్కెట్ యార్డ్ ఎదుట నిర్మించిన దుకాణ సముదాయాన్ని ఈనెల 27న ప్రారంభిస్తున్నట్లు ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ యాట గీత నర్సింహా వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి తెలిపారు. ప్రారంభోత్సవానికి అన్నీ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి మార్కెట్ యార్డు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ మార్కెట్ యార్డ్ ఆవరణలో రూ.65 లక్షలతో 8 దుకాణాలు నిర్మించినట్లు తెలిపారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి,ఎంపీ మల్లు రవిలు ముఖ్య అతిథులుగా హాజరవు తున్నట్లు తెలిపారు.మార్కెట్ యార్డ్ ఆవరణలో సీసీ రోడ్ల నిర్మాణం,రైతులకు వసతుల కల్పనకు ప్రతిపాదనలు రూపొందించినట్లు చెప్పారు. కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు మరియు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా హాజరుకావాలని కోరారు.

## శాపంలా సింగరేణి నిర్ణయం

**రోడ్డున పడనున్న 6వేల కుటుంబాలు**

**లారీల ద్వారానే బొగ్గు రావాణా చేయాలి**

**లారీ అసోసియేషన్ రామగుండం అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి**

**అగ్ని ధార న్యూస్ ,(రామగుండం):** బొగ్గు రవాణా పై సింగరేణి యాజమాన్యం తీసుకోనున్న నిర్ణయం లారీ యజమానులకు శాపం లా మారనున్నట్లు లారీ అసోసియేషన్ రామగుండం అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.గురువారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.సింగరేణి వ్యాప్తంగా 40 ఏళ్ల నుంచి దాదాపు 30 లారీ సంఘాలు సింగరేణి సంబంధించిన బొగ్గును రవాణా చేస్తున్నాయని ఈ లారీలపై ప్రత్యక్షంగా,పరోక్షంగా 6వేల కుటుంబాలు జీవనోపాధి పొందుతున్నట్లు తెలిపారు సింగరేణి యాజమాన్యం వ్యాగన్ల ద్వారా బొగ్గు రవాణా చేసేందుకు నిర్ణయం తీసుకోనున్నట్లు చెప్పారు.ఈ నిర్ణయంతో 6వేలకు పైగా కుటుంబాలు రోడ్డున పడనున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై ఇప్పటికే సింగరేణి యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లామని త్వరలో కోల్బెల్టు ప్రాంత ఎమ్మెల్యేల దృష్టికి తీసుకెళ్తామని వెల్లడించారు.ఇప్పటికైనా యాజమాన్యం గాని ప్రజాప్రతినిధులు గాని చొరవ తీసుకొని వ్యాగన్ల ద్వారా బొగ్గు రవాణా చేసే విధానాన్ని విరమించుకోవాలని లారీల ద్వారానే బొగ్గులు రవాణా చేయాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో తాము కుటుంబ సభ్యులతో కలిసి ఆందోళనలు చేపడతామని శ్రీనివాస్ రెడ్డి హెచ్చరించారు.విలేకరుల ఈ సమావేశంలో అసోసియేషన్ ప్రతినిధులు బాబురావు,సీతయ్య,మేకల రవి,తిరుపతి,తరుణ్,వెంకటేష్,శ్రీధర్,గోపి పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలి

**గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్**

**అగ్నిధార న్యూస్ ,(రామగుండం):** రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గోదావరిఖని 1టౌన్ పోలీస్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి ఆధ్వర్యంలో మోడల్ స్కూల్ సెకండ్ హాట్ హై స్కూల్ విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక ప్రధాన చౌరస్తాలో జరిగిన కార్యక్రమానికి గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.గంజాయి,డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాలను వివరించారు.అనంతరం అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటామని ప్రమాణం చేశారు.స్థానిక ప్రధాన చౌరస్తాలో విద్యార్థులతో మానవహారం నిర్మించారు.రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రాన్ని డ్రగ్ ఫ్రీగా ప్రకటించిందన్నారు.మాదకద్రవ్యాల వినియోగం,నియంత్రణ వారోత్సవాలలో భాగంగా అన్ని వర్గాల ప్రజలకు,విద్యార్థులకు,యువతకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.విద్యార్థులు,యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు.డ్రగ్స్,గంజాయి కి సంబంధించిన ఎలాంటి సమాచారం ఉన్న డయల్ 100 కు ఫోన్ చేసి సమాచారాన్ని అందించాలని విజ్ఞప్తి చేశారు.ఐ యామ్ యాంటీ డ్రగ్ సోల్జర్ అంటూ నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వరరావు గోదావరిఖని వన్ టౌన్ ఎస్ఐలు రమేష్ భూమేష్,ప్రిన్సిపల్స్,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఎం.ఈ .ఓ ను వెంటనే సస్పెండ్ చేయాలి

- ఎస్ఎఫ్ఐ ,డివైఎఫ్ఐ నాయకుల డిమాండ్
- మంథని ఆర్డీవో కు వినతి



**అగ్నిధార న్యూస్ మంథని :** మంథని ఆర్డీవో కి మంథని ఎం.ఈ ఓ పైన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ ,డివైఎఫ్ఐ జిల్లా నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆర్ల సందీప్ ,గొర్రెంకల సురేష్ మాట్లాడుతూ..... విద్యా సంవత్సరం ప్రారంభమై పన్నెండు రోజులు గడుస్తున్నప్పటికి కూడా ఇప్పటివరకు ఎంఈఓ ఏ ఒక్క ప్రైవేట్ పాఠశాలను గాని , బుక్ స్టాల్ ను గాని తనిఖీలు చేసిన దాఖలాలు లేవని అన్నారు.అలాగే మంథనిలో అనుమతి లేని బుక్ స్టాల్ లు విచ్చలవిడిగా అధిక రేట్లకు పుస్తకాలు అమ్ముతున్నారని వాటిపై ఎంఈఓ చర్యలు తీసుకోవడం లేదని ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలు , బుక్ స్టాల్ యాజమాన్యాలు కుమ్మక్కై విద్యార్థుల తల్లిదండ్రుల నుండి అధిక రేట్లకు పాఠ్య పుస్తకాలు , నోటుబుక్కులను విక్రయిస్తున్నారని అన్నారు. ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలు ఏ బుక్ స్టాల్ పేరు చెపితే ఆ బుక్ స్టాల్ లో మాత్రమే పుస్తకాలు కొనాలనే నిబంధన పెట్టినప్పటికీని ఎంఈఓ చర్యలు తీసుకోకపోవడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ఎప్పటికైనా ఎంఈఓ వెంటనే అనుమతి లేని బుక్ స్టాల్స్ ను , అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ స్కూళ్లను తనిఖీలు చేసి నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న పలు ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల విద్యార్థులతో కలిసి ఎంఈఓ కార్యాలయాన్ని ముట్టడి చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆర్ల సందీప్ డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గొర్రెంకల సురేష్ పాల్గొన్నారు.

## మత్తుకు బానిసై,యువత జీవితాన్ని నాశనం చేసుకోవద్దు

**మార్కెట్ డైరెక్టర్ చర్ల వెంకట్ రాంరెడ్డి**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామం లోని,ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో మాదక ద్రవ్యాల, గంజాయి నివారణ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకటరామిరెడ్డి, తలకొండపల్లి ఎస్సై శ్రీకాంత్ పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ గంజాయి మద్యానికి అలవాటు పడిన,భవిష్యత్తు అనేది లేకుండా పోతుందని,యువత మంచి విద్యతో భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు చేరుకోవాలని ఆకాంక్షించారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని,సమాజంలో మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు.అనంతరం అంగన్వాడి సూపర్వైజర్ తిరుమల మాట్లాడుతూ, యువత గంజాయి మరియు మత్తు పదార్థాలను సరదాగా మొదలుపెట్టి అలవాటుగా మారి బానిసగా తయారై యువత తన యొక్క జీవితాన్ని నాశనం చేసుకోవడం జరుగుతున్నది, కావున యువత మత్తులో చిత్తు కాకూడదని తన యొక్క బంగారు భవిష్యత్తును సమాజం వైపు అడుగులు వేయాలని తెలియ జేసినారు.అలాగే విద్యార్థులకు ప్రధాన ఉపాధ్యాయురాలు నసీం సుల్తానా సే నో డ్రగ్ అండ్ సే ఎస్ టు లైఫ్ అనే నినాదనిచ్చారు. అనంతరం గ్రామంలో యాంటీ డ్రగ్స్ ర్యాలీ తీశారు కార్యక్రమంలో, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు నసీమ సుల్తానా, అంగన్ వాడి వేల్జాల్ సెక్టార్ సూపర్వైజర్ తిరుమల, ఉపాధ్యాయులు,, అంగన్వాడి టీచర్లు, వసంత లక్ష్మి, భూషణమ్మ, నస్రీన్ బేగం, ఎస్.పద్మ ,పోలీస్ సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు, గ్రామస్తులు , తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాలతో భవిష్యత్ నాశనం చేసుకోవద్దు..!



**అగ్నిధార న్యూస్ కమానూర్** మాదక ద్రవ్యాలకు అలవాటు పడి ఉజ్వలమైన భవిష్యత్తు యువత నాశనం చేసుకోవద్దని గోదావరిఖని టూటౌన్ సీఐ నక్క ప్రసాద్ అన్నారు. ప్రపంచ మాదక ద్రవ్యాల నిర్మూళన దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా గురువారం కమాన్పూర్ క్రాస్ రోడ్డు నుండి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వరకు కమానపూర్ పోలీసు శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై పచ్చ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించిన అనంతరం మాట్లాడారు. నేటి బాలలే రేపటి పౌరులని, నేటి యువతే రేపటి దేశ భవిష్యత్కు మార్గ నిర్దేషం చూపించే దిక్సూచి అన్నారు. నేటి యువత చేతిలోనే రేపటి దేశ భవిష్యత ఆధారపడి ఉంటుందన్నారు. చెడు మార్గాల వైపు చూడకుండా మంచి మార్గాన్ని ఎన్నుకుని సమాజం = మెచ్చె పౌరులుగా ప్రతి ఒక్కరు తయారు కావాలన్నారు. వ్యవసనాలకు బానిసలు కాకుండా.. ఎవరైన వ్యసనపురులు ఉంటే వారికి మంచి మార్గాన్ని నిర్దేశించాలని సూచించారు. ఎక్కడైన ఎవరైన అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ట్రోల్ ఫ్రీ నంబర్ 1908 కు లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. ఈ మాదక ద్రవ్యాల నిర్మూళన చైతన్య ర్యాలీలో కమాన్పూర్ ఎస్ఐ కొట్టె ప్రసాద్, ఎస్ఐ -2 రవళి, కమాన్పూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల, కమాన్పూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జూలపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# మంథనిలో యాంటీ డ్రగ్ డే ర్యాలీ

డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చటమే లక్ష్యం
- పెద్దపల్లి డిసిపి కరుణాకర్
- పాల్గొన్న టీపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీను బాబు గోదావరిఖని ఎసిపి ఎం.రమేష్



**అగ్నిధార న్యూస్ మంథని :** అంతర్జాతీయ మాదక ద్రవ్యం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గురువారం మంథని సర్కిల్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మాదకద్రవ్యాల నిర్మూలన అవగాహన కార్యక్రమంలో భాగంగా 2కే రన్ మంథని పట్టణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెద్దపల్లి డిసిపి కరుణాకర్ , టీపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు హాజరై గోదావరిఖని ఎసిపి ఎం.రమేష్ , ఇతర పోలీస్ అధికారులతో కలిసి జెండా ఊపి రన్ ని ప్రారంభించారు.

**ఈ సందర్భంగా డిసిపి కరుణాకర్, దుద్దిల్ల శ్రీను బాబు మాట్లాడుతూ...**

దేశ భవిష్యత్తును నిర్ణయించేది యువత అని, అలాంటి యువత డ్రగ్స్, గంజాయి లాంటి మత్తు పదార్థాలకు బానిసలై వారి భవిష్యత్తును అంధకారం చేసుకోవద్దని సూచించారు. చెడు వ్యసనాలకు బానిసలై అనారోగ్యం పాలవుతు బంగారు భవిష్యత్తును కోల్పోవడమే కాకుండా, ఎన్నో చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలు చేస్తు తమ చేతులారా భవిష్యత్తును పాడు చేసుకుంటున్నారని, దానికోసమే ముందుగానే మత్తు పదార్థాలను నిర్మూలించి యువతను మత్తు అనే మహమ్మారి నుండి కాపాడుకోవాలని సూచించారు. యాంటీ డ్రగ్ డే వారోత్సవాలలో భాగంగా కాకుండా పెద్దపల్లి జిల్లా డ్రగ్ ఫ్రీ జిల్లాగా మార్చే వరకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, భావితరాలకు డ్రగ్ ఫ్రీ సమాజాన్ని అందించాలని అన్నారు. జిల్లాలో ఎక్కడైనా గంజాయి వంటి ఇతర మాదక ద్రవ్యాలను విక్రయించిన, అక్రమ రవాణా చేసిన, వినియోగించినట్లు గుర్తించినట్లైతే వెంటనే పోలీస్ కు సమాచారం అందించవలసిందిగా సూచించారు. ఈ ర్యాలీలో పాల్గొన్న అన్ని విధ్యాసంస్థల యాజమాన్యాలకు విద్యార్థిని, విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. గురువారం యాంటీ డ్రగ్ డే సందర్భంగా రన్ కు హాజరైన యువత ,ప్రజలు వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులతో "నో టు డ్రగ్... యస్ టు లైఫ్" అనే నినాధంతో ప్రతిజ్ఞ చేస్తూ మీ చుట్టూ ప్రక్కల ఉన్న వారికి అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమలో మంథని సీఐ రాజు, గోదావరిఖని టూ టౌన్ ఇన్స్పెక్టర్ ప్రసాదరావు, రామగిరి ఎస్సై శ్రీనివాస్, దివ్య, మంథని ఎస్ఐ రమేష్, ముత్తారం ఎస్సై నరేష్, యువత, స్థానిక ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎల్ ఈడీ విద్యుత్ బల్బులు అందజేత

**అగ్నిధార న్యూస్ కమాన్పూర్** కమాన్పూర్ మండలంలోని జూలపల్లి గ్రామ పంచాయతి కార్యాలయానికి గ్రామంలో విద్యుత్ స్థంబాలకు అమర్చే 100 విద్యుత్ ఎల్ఈడీ బల్బులతో పాటు హొల్డర్లను లయన్స్ క్లబ్ ఆఫ్ కమాన్పూర్ ఆద్వర్యంలో గురువారం లయన్స్ క్లబ్ అధ్యక్షులు సాన రామకృష్ణారెడ్డి చేతుల మీదుగా గ్రామ పంచాయతి కార్యాదర్శి అంబటి శంకర్కు అందజేశారు. ఈ సందర్భంగా ప్రజల సౌకార్యార్థం రాత్రి వేళల్లో వీధుల్లో బల్బులు లేకుండా చీకటితో ప్రజల రాకపోకలకు ఇబ్బందులు కలగవద్దనే ఉద్దేశ్యంతో గ్రామ పంచాయతికి ఈ విద్యుత్ ఎల్ఈడీ బల్బులను అందజేసీవట్లు తెలిపారు. అలాగే సాధ్యమైన మేరకు లయన్స్ క్లబ్ ఆఫ్ కమాన్పూర్ ఆధ్వర్యంలో మరికొన్ని గ్రామ పంచాయతీలకు కూడ విద్యుత్ ఎస్ఈడీ బల్బులను, హొల్డర్లను అందించే ప్రయత్నం తమ లయన్స్ క్లబ్ ఆఫ్ కమాన్పూర్ ఆధ్వర్యంలో చేపడుతామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శంకర్, సభ్యులు మచ్చగిరి రాము, జబ్బార్ ఖాన్, చొప్పరి సంతోష్, రెబల్ రాజులతో పాటు కారోబార్ బర్ల భూమయ్య తదితరులు పాల్గొన్నారు

## కొనసాగుతున్న వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక పనులు


**అగ్నిధార న్యూస్ ,(రామగుండం):** వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమాల్లో భాగంగా గురువారం గోదావరిఖని బస్ స్టాండ్ ఎదుట ఉన్న ప్రజా మరుగుదొడ్డి ని రామగుండం నగర పాలక సంస్థ సిబ్బంది పరిశుభ్రం చేశారు చుట్టూ పెరిగిన ముళ్ళ పొదలను పిచ్చి మొక్కలను తొలగించారు. బహిరంగ మల మూత్ర విసర్జన చేయకుండా మరుగుదొడ్డి మూత్ర శాలలు ఉపయోగించాలని రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి నేతృత్వంలో మున్సిపల్ సిబ్బంది చుట్టు ప్రక్కల వారికి అవగాహన కల్పించారు. అలాగే 40 వ డివిజన్ లో వ్యాపారులకు ట్రేడ్ లైసెన్స్ పై అవగాహన కల్పించారు. నాలా లో పూడిక తీత పనులు 47, 48, 49 డివిజన్ లలో కొనసాగాయి. ఫైవ్ ఇంక్ లైన్ ప్రాంతంలో గోడలపై సందేశాత్మక చిత్రాలు నినాదాలు లిఖించారు.ఈ కార్యక్రమాల్లో సానిటరీ ఇన్స్పెక్టర్లు కుమార స్వామి కిరణ్ నాగ భూషణం ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ మధుకర్ ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీకాంత్ మెప్మా సి ఓ లు ఆర్ పి లు స్వశక్తి మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా..విద్యార్థుల మధ్యన ఛత్రపతి సాహు మహారాజ్ జయంతి వేడుకలు..

**అగ్ని ధార న్యూస్, మందమర్రి మండలం జూన్ 26** విద్య యొక్క ప్రాముఖ్యతను వివరించిన బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు.. మంచిర్యాల జిల్లా కేంద్రంలో గల ఆస్పరెంట్ అకాడమీ విద్యార్థుల మధ్యన చత్రపతి సాహు మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు.ఈ కార్యక్రమం బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు నాగుల కిరణ్ బాబు అధ్యక్షతన జరగగా.. ముఖ్య అతిథులుగా కాదాశి రవీందర్ రాష్ట్ర సెక్రెటరీ,ముల్కల్ల రాజేంద్రప్రసాద్ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు హాజరయ్యారు.అనంతరం నాయకులు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ... చత్రపతి సాహు మహారాజ్ చరిత్రను,విద్య యొక్క ప్రాముఖ్యతను వివరించారు.ఈ కార్యక్రమంలో.. మంచిర్యాల జిల్లా నాయకులు ముత్యం నిహార్ వర్మ,బెల్లంపల్లి నియోజకవర్గ అధ్యక్షులు దాగం శ్రీనివాస్, మంచిర్యాల పట్టణ నాయకులు కుమ్మరి కృష్ణ చైతన్య,మందమర్రి పట్టణ నాయకులు కామాద్రి శ్రావణ్ కుమార్,ఆస్పరెంట్ అకాడమీ విద్యార్థులు పాల్గొన్నారు.

## కార్యాలయానికి వచ్చే ప్రజలకు కనీస వసతులు కల్పించండి

- మంథని ఎమ్మార్వో కి వినతి పత్రం అందజేసిన మారుతి



**అగ్నిధార న్యూస్ మంథని** :రెవెన్యూ శాఖ పరమైన వివిధ సమస్యల పరిష్కారానికి మంథని మండల రెవెన్యూ ఆఫీస్ పరిధిలోని వివిధ గ్రామాల నుండి భూమి రిజిస్ట్రేషన్, కుల, మరణ, ఆదాయనివాస సర్టిఫికెట్ల ఇతరత్ర వాటికోసం నిత్యం పదుల సంఖ్యలో వచ్చే ప్రజలకు కూర్చోవడానికి కనీస వసతులు లేని కారణముతో మంథని పట్టణానికి చెందిన మారుతి గురువారం మంథని ఎమ్మార్వో కుమారస్వామి ని కలిసి కార్యాలయానికి వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా వసతులు ఏర్పాటు చేయాలని వినతి పత్రాన్ని అందజేశారు. వినతిని స్వీకరించిన ఎమ్మార్వో సానుకాలంగా స్పందించి వసతులు ఏర్పాటు చేస్తామని తెలిపారన్నారు.

## మాత శిశు వైద్య సేవలు వినియోగించుకోండి

- డిసిహెచ్ఎస్ జిల్లా మెడికల్ సూపరిండెంట్ శ్రీధర్
- రక్త కణాలు తక్కువగా ఉన్న గర్భిణీకి ఆపరేషన్ విజయవంతం చేసిన వైద్యులు



**అగ్నిధార న్యూస్ మంథని :** మంథని మండలానికి సంబంధించిన ఒక మహిళ ఇటీవల మంథనిలోని మాత శిశు ఆరోగ్య కేంద్రంలో అడ్మిట్ కాగా ఆపరేషన్ ముందుగా కొన్ని రక్త పరీక్షలు నిర్వహించగా రక్త కణాలు కౌంట్ అనేది తక్కువగా ఉండడంతో గైనకాలజిస్ట్ డాక్టర్ సోనీ పెద్దపల్లి జిల్లా ఆసుపత్రికి రిఫార్ చేశారు. పెద్దపల్లి మాత శిశు వైద్యులు గురువారం ఉదయం ఆపరేషన్ చేయగా ఆమెకు పండంటి ఆడ శిశువు జన్మించిందని ప్రస్తుతం తల్లి బిడ్డ క్షేమంగానే ఉన్నారని గైనకాలజిస్ట్ డాక్టర్ అనసూయ అనస్థీషియా డాక్టర్ రామం తెలిపారు. ఈ ఆపరేషన్ కు కృషిచేసిన వైద్యులను అభినందించిన డిసిహెచ్ఎస్ జిల్లా మెడికల్ సూపరిండెంట్ శ్రీధర్.

## మందమర్రి మాదక ద్రవ్య రహిత సమాజ నిర్మాణమే లక్ష్యం..

**ఆగ్ని ధార న్యూస్, మందమర్రి మండలం జూన్ 26** బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్ గంజాయి నిర్మూలనే ధ్యేయంగా..పోలీస్ శాఖ భారీ అవగాహన ర్యాలీ. మందమర్రి మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మించాలనే గొప్ప లక్ష్యంలో..ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని,బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్ పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల,అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని, మందమర్రి సర్కిల్ పోలీస్ ఆధ్వర్యంలో. మందమర్రి పట్టణంలో "మాదకద్రవ్యాల నిర్మూలన అవగాహన ర్యాలీ"ని,గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ ర్యాలీని ఏసీపీ రవి కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. మందమర్రి సింగరేణి గ్రౌండ్ నుండి మార్కెట్ మీదుగా సాగిన ఈ భారీ ర్యాలీలో.. సింగరేణి మందమర్రి ఏరియా జీ.ఎం దేవేందర్,ఇతర సింగరేణి అధికారులు,వివిధ పాఠశాలల విద్యార్థులు,యువత, రాజకీయ నాయకులు, మహిళలు,పోలీస్ సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు."మత్తుకు బానిసలై,బంగారు భవిష్యత్తును అంధకారం చేసుకోకండి"వంటి నినాదాలతో విద్యార్థులు ప్లకార్డులు ప్రదర్శించి ప్రజలలో చైతన్యం నింపారు.అనంతరం మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా విద్యార్థులు,యువత ప్రతిజ్ఞ చేసి,"యాంటీ డ్రగ్ సోల్జర్స్"గా.. సంతకాలు చేశారు. ఈ సందర్భంగా ఏసీపీ రవి కుమార్ మాట్లాడుతూ..."దేశ భవిష్యత్తు యువత చేతుల్లో ఉంది.అలాంటి యువత గంజాయి వంటి మత్తు పదార్థాలకు బానిసలై పురోగతికి,ఉజ్వల భవిష్యత్తుకు స్వయంగా అవరోధాలు సృష్టించుకోవద్దు.సమాజం నుండి మాదకద్రవ్యాలను సమూలంగా నిర్మూలించడానికి ప్రతి ఒక్కరూ నడుం బిగించాలి.పోలీస్ శాఖ గంజాయి వంటి మత్తుపదార్థాల అమ్మకం మరియు వాడకంపై కఠినంగా వ్యవహరిస్తుంది,"అని హెచ్చరించారు. సింగరేణి జీ.ఎం దేవేందర్ మాట్లాడుతూ,"చెడు వ్యసనాల వల్ల యువత ఆరోగ్యాన్ని భవిష్యత్తును నాశనం చేసుకోవడమే కాకుండా,చట్టవ్యతిరేక కార్యకలాపాలలో చిక్కుకుంటున్నారు.ఈ మత్తు అనే మహమ్మారి నుండి మన యువతను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది,"అని అన్నారు.మందమర్రి సీ.ఐ శశిధర్ రెడ్డి మాట్లాడుతూ... "సరదాగా మొదలయ్యే అలవాటే వ్యసనంగా మారి జీవితాలను నాశనం చేస్తుంది.తల్లిదండ్రులు ఇచ్చిన స్వేచ్ఛను దుర్వినియోగం చేయకుండా విద్యార్థులు తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలి. గంజాయి వంటి మాదకద్రవ్యాల నిర్మూలనలో యువత భాగస్వామ్యం కావాలి, "అని కోరారు.మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారం తెలిస్తే వెంటనే ఉపాధ్యాయులకు, యాంటీ-డ్రగ్ కమిటీలకు లేదా డయల్ 100,1908 నంబర్లకు ఫోన్ చేసి, పోలీసులకు తెలియజేయాలని అధికారులు సూచించారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి.ఈ కార్యక్రమంలో.. మందమర్రి సర్కిల్ ఎస్ఐలు,సింగరేణి పర్సనల్ మేనేజర్,ఎస్ఓ టూ జీఎం, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, యువకులు,పోలీస్ సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# 'బిచ్చగాడు 3' విడుదల ఎప్పుడో చెప్పిన విజయ్ ఆంటోనీ



తమిళ నటుడు విజయ్ ఆంటోనీ ప్రధానపాత్రలో తెరకెక్కిన చిత్రం 'మార్గన్' క్రైమ్ థ్రిల్లర్‌గా రాబోతున్న ఈ సినిమాకు లియో జాన్ పాల్ దర్శకత్వం వహిస్తుండగా.. విజయ్ ఆంటోనీ ఫిలింస్ కార్పొరేషన్ బ్యానర్‌పై మీరా విజయ్ ఆంటోనీ నిర్మిస్తుంది. ఈ చిత్రం జూన్ 27న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సినిమాను తెలుగులో సురేష్ ప్రొడక్షన్ విడుదల చేయబోతుంది. ఈ సందర్భంగా తెలుగు మీడియాతో ముచ్చాటించాడు విజయ్. మంచి కంటెంట్ ఉన్న సినిమాలను తెలుగు ప్రేక్షకులు ఎప్పుడు ఆదరిస్తారని విజయ్ తెలిపాడు. బిచ్చగాడు సినిమా హిట్ అయినట్లుగానే మార్గన్ సినిమా కూడా తెలుగులో మంచి విజయం సాధిస్తుందనే నమ్మకం ఉందన్నారు విజయ్. అయితే ఈ మీట్‌లో మీడియా అడుగుతూ.. మీ దర్శకత్వంలో సినిమా ఎప్పుడు వస్తుందని అడుగగా.. విజయ్ సమాధానమిస్తూ.. ప్రస్తుతం నేను బిచ్చగాడు 3 సినిమాను తెరకెక్కిస్తున్నాను. 2027లో ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఫస్ట్ రెండు పార్టుల కంటే భిన్నంగా ఈ సినిమా ఉండబోతుందని విజయ్ చెప్పుకోచ్చాడు. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. ఒక సైకో స్విమ్మర్ అమ్మాయిలకు ఒక వింత డ్రగ్‌ను ఇచ్చి హత్య చేస్తుంటాడు. ఈ డ్రగ్ ప్రభావం వల్ల వారి భాదితుల శరీరాలు నల్లగా మారి ప్రాణాలు కోల్పోతాయి. అయితే ఈ కేసును దర్యాప్తు చేసే పోలీస్ అధికారి పాత్రలో విజయ్ ఆంటోనీ కనిపించనున్నారు. దర్యాప్తులో భాగంగా అతను కూడా ఈ డ్రగ్ బారిన పడి, అతని శరీరంలో సగం నల్లగా మారడం ట్రైలర్‌లో హైలైట్‌గా నిలిచింది. ఈ హత్యల వెనుక ఉన్న అసలు కారణం ఏమిటి, హంతకుడిని విజయ్ ఆంటోనీ ఎలా పట్టుకుంటాడనేది సినిమా ప్రధాన కథాంశం.




# కన్నప్ప బుకింగ్స్ మాములుగా లేవుగా.. 24 గంటల్లోనే లక్షకి పైగా..

మంచు విష్ణు కన్నప్ప మరి కొద్ది గంటలలో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమా కోసం దేశం మొత్తం ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తుంది. ఈ క్రమంలో అడ్వాన్స్ బుకింగ్స్ జోరుగా కొనసాగుతున్నాయి. ప్రేక్షకుల రెస్పాన్స్ చూసి మరోసారి మంచు విష్ణు కృతజ్ఞతలు తెలిపారు. 'కన్నప్ప' కోసం ముందస్తు బుకింగ్స్ జోరుగా సాగుతున్నాయి. 24 గంటల్లోనే 1,15,000 టికెట్లు అమ్ముడయ్యాయి, అని ఈ విషయాన్ని ట్విట్టర్‌లో తెలిపారు. ఈ రేంజ్‌లో టికెట్ బుకింగ్స్ జరుగుతుండటంతో ఈ మూవీ తొలిరోజే భారీ ఓపెనింగ్స్ రాబట్టడం ఖాయమని మేకర్స్ ధీమా వ్యక్తం చేస్తున్నారు. అయితే ఈ రకమైన ప్రీ-రిలీజ్ ప్రేమ తనకు ఎంతో ఆనందాన్ని ఇచ్చింది అని విష్ణు అన్నారు. కన్నప్పకు ఇలాంటి మద్దతు ఇచ్చిన ప్రతి సినీ ప్రేమికుడికి కృతజ్ఞతలు తెలుపుతున్నాను అంటూ మంచు విష్ణు తన ట్వీట్‌లో పేర్కొన్నారు. ఇక ఈ సినిమాలో మోహన్ బాబు, మోహన్ లాల్, శరత్ కుమార్, ప్రభాస్, అక్షయ్ కుమార్, కాజల్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమాను పాన్ ఇండియా భాషల్లో భారీ స్థాయిలో రిలీజ్ చేస్తున్నారు. ఇక 'కన్నప్ప' సినిమా ఇప్పటికే అమెరికాలో ప్రీమియర్ షోలు జరుపుకుంటుంది, అలాగే ఇండియాలో సాయంత్రం 6 గంటల నుంచి ప్రీమియర్స్ మొదలవుతాయి. ఈ సినిమాను శివ భక్తుడు 'కన్నప్ప' జీవిత కథ ఆధారంగా నిర్మించారు. ఈ ప్రాజెక్టుపై మంచు విష్ణు అండ్ టీమ్‌కు చాలా నమ్మకముంది. హిందీ ఫైనల్ కాపీని ఇప్పటికే పలువురు ప్రముఖ సినీ వ్యక్తులు చూసి చిత్రం చాలా బాగుందని తెలియజేశారు. మంచు విష్ణు ఈ చిత్రాన్నితన డ్రీమ్ ప్రాజెక్ట్ గా భావిస్తున్న నేపథ్యంలో మూవీని భారీ బడ్జెట్‌తో, అంతర్జాతీయ స్థాయి నైపుణ్యంతో రూపొందించారు. %ఎఖీఔ%, భారీ లొకేషన్స్ ఈ సినిమాకి ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి. బాలీవుడ్ డైరెక్టర్ ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వంలో ఈ చిత్రం తెరకెక్కింది.



# వెండితెరపైకి దశావతారాలు..

## పన్నెండేళ్లలో 7 సినిమాలు.. ఏవి ఎప్పుడంటే?

ప్రముఖ నిర్మాణ సంస్థ హోంబలే ఫిల్మ్స్ తాజాగా క్లీమ్ ప్రొడక్షన్స్‌తో కలిసి పన్నెండేళ్ల ప్రణాళికతో మహావతార్ సినిమాటిక్ యూనివర్స్ (ఎంసీయూ) అనే ప్రాజెక్ట్ ప్రారంభించింది. ఈ యూనివర్స్‌లో భాగంగా రానున్న తొలి చిత్రం 'మహావతార్ నరసింహ'. అశ్విన్ కుమార్ దర్శకత్వంలో శిల్పా ధవాన్, కుశల్ దేశాయి, చైతన్య దేశాయి నిర్మించారు. ఈ చిత్రం 3డీ ఫార్మాట్‌లో ఐదు భాషల్లో జూలై 25న రిలీజ్ కానుంది. సామ్ సీఎస్ సంగీతం అందించిన ఈ సినిమా నుంచి 'రోర్ ఆఫ్ నరసింహ...' పాటను రిలీజ్ చేశారు. సామ్ సీఎస్, రాకేందు మౌళి సాహిత్యం అందించి, పాడారు. ఈ సందర్భంగా అశ్విన్ కుమార్ మాట్లాడుతూ%-% "ఇది కేవలం సినిమా కాదు... ఆధ్యాత్మిక అనుభూతి" అన్నారు. "ఇప్పుడు మన కథలు వెండితెరపై అలరించబోతున్నాయి. ఇదో అద్భుతమైన సినిమా ప్రయాణం" అని శిల్పా ధవాన్ తెలిపారు. ఇదిలా ఉంటే... ఎంసీయూ దశావతారాలను తెరపైకి తీసుకొస్తుంది. 2025లో నరసింహ, 2027లో పరశురామ, 2029లో రఘునందన్, 2031లో ద్వారకాధీశ్, 2033లో గోకులానంద, 2035లో మహావతార్ కల్కి పార్ట్ 1, 2037లో మహావతార్ కల్కి పార్ట్ 2 ' చిత్రాలు ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు మేకర్స్ తెలిపారు.


### నేషనల్ క్రష్ ఫ్యాన్స్‌కు గుడ్ న్యూస్..!

# ఇలా చేస్తే రష్మికను కలిసే ఛాన్స్.. చాలా ఈజీ గురూ..

స్టార్ హీరోయిన్ రష్మిక మందన్న వరుస విజయాలతో దూసుకుపోతుంది. కన్నడ ఇండస్ట్రీ నుంచి వచ్చిన ఈ ముద్దుగుమ్మ తక్కువ సమయంలోనే టాలీవుడ్ లో తోప్ హీరోయిన్ గా మారిపోయింది. చలో సినిమాతో టాలీవుడ్ లోకి అడుగుపెట్టిన రష్మిక తొలి సినిమాతోనే మంచి విజయాన్ని అందుకుంది. ఆతర్వాత గీతగోవిందం సినిమాతో మరో హిట్ ను తన ఖాతాలో వేసుకుంది. ఇలా వరుసగా సినిమాలు చేస్తున్న క్రమంలోనే సూపర్ స్టార్ మహేష్ బాబు సరసన నటించే అవకాశం అందుకుంది. మహేష్ అనిల్ రావిపూడి కాంబోలో వచ్చిన సరిలేరు నీకెవ్వరూ సినిమాలో హీరోయిన్ గా చేసింది. ఈ సినిమా బ్లాక్ బస్టర్ అయ్యింది. ఆతర్వాత పుష్ప సినిమాతో పాన్ ఇండియా స్టార్ అయ్యింది. కేవలం తెలుగులోనే కాదు తమిళ్, హిందీ భాషల్లోనూ సినిమాలు చేసి సక్సెస్ అయ్యింది రష్మిక. ప్రస్తుతం మోస్ట్ వాంటెడ్ బ్యూటీగా మారిపోయింది ఈ చిన్నది. రీసెంట్ గా కుబేర సినిమాతో మరో విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది.. ఈ నేషనల్ క్రష్. అయితే రష్మికాకు ఉన్న ఫ్యాన్ బేస్ గురించి ప్రేత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. రష్మికకు డై హార్ట్ ఫ్యాన్స్ ఉన్నారు. అయితే రష్మికాను కలవాలని చాలా మంది అభిమానులు ఎదురుచూస్తుంటారు. తాజాగా తనకు కలవడానికి ఓ క్రేజీ అఫర్ ఇచ్చింది రష్మిక. నేనే నేరుగా మీ వద్దకు వచ్చి కలుస్తాను అని చెప్తుంది ఈ చిన్నది. తాను వచ్చి కలవాలంటే తాను చెప్పిన పని చేయాలి అని అంటుంది.



# మురుగన్ పుస్తకంతో దర్శనమిచ్చిన ఎన్టీఆర్.. ఆ సినిమా కోసమేనా.!




యంగ్ టైగర్ ఎన్టీఆర్ ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా గడుపుతున్న విషయం తెలిసిందే. ఇప్పటికే ప్రశాంత్ నీల్‌తో డ్రాగన్ (వర్కింగ్ టైటిల్) అనే ప్రాజెక్ట్ చేస్తున్న తారక్ బాలీవుడ్ నుంచి వార్ 2 ని విడుదలకు సిద్ధం చేశాడు. ఈ చిత్రం ఆగష్టు 14న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా ప్రమోషన్స్ కోసం ముంబై నుంచి హైదరాబాద్‌కు రాకపోకలు సాగిస్తున్నారు. అయితే తాజాగా ఎన్టీఆర్ ఎయిర్‌పోర్ట్ నుంచి వెళుతుండగా.. ఆయన చేతిలో ఉన్న ఒక పుస్తకం ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఎయిర్‌పోర్ట్ నుంచి తారక్ వెళుతుంటే అతడి చేతిలో ఆనంద్ బాలసుబ్రహ్మణ్యం రచించిన "మురుగ: ది లార్డ్ ఆఫ్ వార్, ది గాడ్ ఆఫ్ విస్డమ్ (%వీబతీబన్త్రుః ఎష్ట్రవ వాశీతీఎ శీట ఔథితీ, ఎష్ట్రవ +శీఎ శీట ఔఱంఎశీఎ%) అనే పుస్తకం కనిపించింది. తారక్ తన తదుపరి చిత్రం త్రివిక్రమ్‌తో చేయబోతున్న విషయం తెలిసిందే. ఈ సినిమా మైథాలజీ బ్యాక్‌డ్రాప్‌లో రానుండగా.. మురుగన్ కథతో రాబోతుంది. దీంతో ఈ సుబ్రహ్మణ్యుడి గురించి తెలుసుకుంటున్నాడు తారక్. కాగా ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్‌గా మారింది.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
RNI TITLE CODE:TELTEL/2024/89359 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com